RNI TELTEL/2024/89620

నేటి

# శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 245, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 10 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

## లోక్‌సభలో సహనం కోల్పోయిన రాజ్‌నాథ్ సింగ్..

'వందేమాతరం' చర్చలో ప్రతిపక్షాలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్

నన్ను కూర్చోబెట్టేది ఎవరంటూ తీవ్ర ఆగ్రహం



కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల వల్లే వందేమాతరానికి అన్యాయం జరిగిందన్న రక్షణ మంత్రి

ఈ అంశాన్ని బీజేపీ ఎన్నికల కోసం వాడుకుంటోందన్న ప్రియాంక గాంధీ

## కర్ణాటకలో మరోసారి తెరపైకి సీఎం పదవి వివాదం..

## సిద్ధూ కుమారుడి వ్యాఖ్యలపై డీకే ఏమన్నారంటే..!



సిద్ధరామయ్య పూర్తికాలం సీఎం అంటూ కుమారుడు యతీంద్ర వ్యాఖ్యలు

యతీంద్ర వ్యాఖ్యలపై డీకే శివకుమార్ ఆసక్తికర స్పందన

బెళగావిలో "డీకే నెక్స్ట్ సీఎం" అంటూ మద్దతుదారుల నినాదాలు

## తమిళనాడుకే పరిమితం కాదు..

## పుదుచ్చేరి ప్రజలకు కూడా అండగా ఉంటా: విజయ్



- పుదుచ్చేరిలో జరిగిన తొలి బహిరంగ సభలో మాట్లాడిన నటుడు విజయ్
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ జెండా ఎగురుతుందని ధీమా
- పుదుచ్చేరికి రాష్ట్ర హోదా ఇవ్వడంలో కేంద్రం విఫలమైందని విమర్శ

# కేసీఆర్ అంటే పోరాటం..
# రేవంత్ అంటే వెన్నుపోటు: హరీశ్ రావు

తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు

తెలంగాణ ఉద్యమంలో ఈ 3 రోజులు చాలా కీలకమైనవి



హైదరాబాద్: కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ అన్నారు. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. కేసీఆర్ అంటే పోరాటం..

# 2.43 లక్షల కోట్ల రూపాయల
# పెట్టుబడులకు ఆమోదం

- 35 అవగాహనా ఒప్పందాలపై సంతకాలు
- 75 వేల కోట్లతో గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, డీప్‌టెక్ హబ్ ఏర్పాటు
- సీతారాం స్పిన్నర్స్ రూ.3 వేల కోట్లతో టెక్స్‌టైల్? యూనిట్? నెలకొల్పనుంది
- మెగా డిజిటల్ మీడియా హబ్ ఏర్పాటుతో వేలాది మంది ఉద్యోగాలు
- యూనివర్సిటీ ఆఫ్ లండన్ భాగస్వామ్యంతో ఆధునిక నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం





హైదరాబాద్: భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత వైభవంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 తొలిరోజు విజయవంతమైంది. రాష్ట్ర ఉజ్జ్వల భవిష్యత్ విజన్ ఆవిష్కరణకు నిర్వహించిన ఈ అంతర్జాతీయ సదస్సు తొలిరోజున పేరొందిన కంపెనీలు.. దేశ విదేశాల ప్రతినిధులు పారిశ్రామికవేత్తల దృష్టిని అమితంగా ఆకట్టుకుంది. మొదటి రోజు సుమారు 2.43 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. 35 అవగాహనా ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందాల వల్ల తెలంగాణ రాష్ట్రం "తెలంగాణ విజన్ 2047" దిశగా వేగంగా పయనిస్తున్న ఆర్థిక శక్తిగా తన సుస్థిర స్థానాన్ని చాటుకుంది. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ఆధ్వర్యంలో తొలిరోజు డీప్‌టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలపై సంతకాలు చేశారు. ప్రముఖ సంస్థలు, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ముందుకు రావడంతో రాష్ట్ర అభివృద్ధితో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. ప్రత్యేకంగా,

## ఇండిగో సంక్షోభం.. రంగంలోకి దిగిన కేంద్రం..
## ఎయిర్‌పోర్టులకు ప్రత్యేక బృందాలు

- ఇండిగో విమాన సర్వీసుల్లో కొనసాగుతున్న అంతరాయం
- రంగంలోకి దిగిన కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ
- ప్రధాన ఎయిర్‌పోర్టులకు ఉన్నతాధికారుల బృందాల ఏర్పాటు
- ప్రయాణికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదేశం








## ఇందిరమ్మ చీరలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు కొండా సురేఖ



## రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

- ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు
- 33 జిల్లాల కోసం రూ. 5.80 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- గ్లోబల్ సమ్మిట్ వేదికగా విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించిన సీఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల కలెక్టరేట్ల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాలను విర్చువల్‌గా ఆవిష్కరించారు.

## ఏపీకి 8 మంది ఐఏఎస్‌ల కేటాయింపు



- ఏపీకి 8 మంది కొత్త ఐఏఎస్ అధికారుల కేటాయింపు
- కొత్త జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు అధికారులు
- ఏపీకి చెందిన ఇద్దరు అధికారులకు ఇతర క్యాడర్ల

# రెవెన్యూ శాఖపై
# సీఎం చంద్రబాబు సమీక్ష...

## 5.74 లక్షల ఎకరాల రికార్డుల పునఃపరిశీలనకు ఆదేశం

- ఫ్రీహోల్డ్ కింద ఉన్న 5.74 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై పునపరిశీలన
- గత ప్రభుత్వ నిర్ణయంపై ఆరా తీసిన సీఎం చంద్రబాబు
- రెవెన్యూ శాఖపై సమీక్షలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ
- 2.77 కోట్ల కుల ధృవపత్రాలను ఆధార్‌తో అనుసంధానం
- భూ రికార్డుల అప్‌డేషన్, సర్వే ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచన




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించిన అసైన్డ్ భూములపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాలను క్షుణ్ణంగా పునఃపరిశీలించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం అమరావతిలో రెవెన్యూ శాఖ పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఫ్రీహోల్డ్ విధానంతో పాటు 22ఏ (బి-ఫారం) రీసర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై ఈ సమీక్షలో చర్చించారు.

## నెహ్రూ అసలైన విశ్వాస పాత్రుడైతే...
## సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీనే: షర్మిల



- నెహ్రూపై మోదీ వ్యాఖ్యలను ఖండించిన షర్మిల
- మోదీ ఓ అభినవ బ్రిటీషర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు
- స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పూర్వీకుల పాత్రేమిటని ప్రశ్న
- దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మోదీ మాటలున్నాయని ఎద్దేవా

## పేపర్ బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు జరగాలి: లోక్‌సభలో మిథున్‌రెడ్డి



- అందరికీ సౌకర్యంగా ఉంటే.. ఎస్ఐఆర్‌తో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు
- అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలి
- ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో సాయంత్రం 6గం. తర్వాత అకస్మాత్తుగా ఓటింగ్ శాతం పెరిగింది

## లోక్‌సభలో సహనం కోల్పోయిన రాజ్‌నాథ్ సింగ్..

ఢిల్లీ: లోక్‌సభలో 'వందేమాతరం' గీతంపై జరిగిన చర్చ తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. చర్చ సందర్భంగా తన ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులు పదేపదే అడ్డుతగలడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నన్ను కూర్చోబెట్టేది ఎవరు? ఎవరు కూర్చోబెడతారు?" అంటూ వారిపై విరుచుకుపడ్డారు. "ఏం మాట్లాడుతున్నారు మీరు... కూర్చోండి!" అని గట్టిగా హెచ్చరించారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని సభ్యులను శాంతపరచాల్సి వచ్చింది. సోమవారం లోక్‌సభలో 'వందేమాతరం' అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన బుజ్జగింపు రాజకీయాల కోసం జాతీయ గీతమైన 'వందేమాతరం'ను ముక్కలు చేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుంచే ఈ అన్యాయం మొదలైందని విమర్శించారు. వందేమాతరం గీతానికి జరిగిన అన్యాయం కేవలం ఒక పాటకు మాత్రమే కాదని, యావత్ స్వతంత్ర భారత ప్రజలకు జరిగిందని ఆయన అన్నారు. అంతకుముందు, ప్రధాని నరేంద్ర మోదీ ఈ చర్చను ప్రారంభిస్తూ వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం చారిత్రాత్మకమని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. వందేమాతరం వందేళ్లు పూర్తి చేసుకున్న సమయంలో కాంగ్రెస్ దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అణచివేసిందని విమర్శించారు. ఈ చర్చపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా స్పందించారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చిందని, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నమే ఇదని ఆరోపించారు. నెహ్రూను విమర్శించడానికి సమయం కేటాయించడం మానేసి, ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలని ఆమె సూచించారు.

## కర్ణాటకలో మరోసారి తెరపైకి సీఎం పదవి వివాదం..
## సిద్ధూ కుమారుడి వ్యాఖ్యలపై డీకే ఏమన్నారంటే..!

ఢిల్లీ: కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్ర చేసిన వ్యాఖ్యలు, వాటిపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించిన తీరు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే... ముఖ్యమంత్రి మార్పు ఉండదని, సిద్ధరామయ్య పూర్తికాలం పదవిలో కొనసాగుతారని, డీకే శివకుమార్ డిమాండ్‌ను అధిష్ఠానం తోసిపుచ్చిందని యతీంద్ర సోమవారం వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ఈ రోజు బెంగళూరులో మీడియా ప్రశ్నించగా.. డీకే శివకుమార్ కేవలం "చాలా సంతోషం. అంతా మంచే జరగాలి, రాష్ట్రానికి మంచి జరగాలి" అని క్లుప్తంగా బదులిచ్చారు. ఆ తర్వాత, శీతాకాల సమావేశాల కోసం బెళగావి విమానాశ్రయానికి చేరుకున్న డీకే శివకుమార్‌కు మద్దతుదారులు "డీకే నెక్స్ట్ సీఎం" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మరోవైపు డీకే సన్నిహితురాలైన మంత్రి లక్ష్మీ హెబ్బాల్కర్ సోదరుడు, ఎమ్మెల్సీ చన్నరాజ్ హట్టిహోళి.. తన సోషల్ మీడియా ఖాతాలో డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రి అని సంబోధిస్తూ పోస్ట్ చేయడం కలకలం రేపింది. యతీంద్ర వ్యాఖ్యలు అనవసరమని చన్నరాజ్ అభిప్రాయపడ్డారు. సీఎం పదవిపై అధిష్ఠానం సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని చెప్పినప్పుడు, అంతవరకూ వేచి చూడాలని సూచించారు. ఈ పరిణామాలపై రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి స్పందిస్తూ, పార్టీలో ఎలాంటి గందరగోళం లేదని, అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని స్పష్టం చేశారు. అయితే, నేతలు బహిరంగ ప్రకటనలు చేసేటప్పుడు బాధ్యతాయుతంగా ఉండాలని హితవు పలికారు. మొత్తం మీద నేతలు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. సీఎం కుర్చీ చుట్టూ ఇరు వర్గాల మద్దతుదారుల వ్యాఖ్యలు, నినాదాలు కర్ణాటక కాంగ్రెస్‌లో అంతర్గత పోరును మరోసారి బహిర్గతం చేశాయి.

## తమిళనాడుకే పరిమితం కాదు..
## పుదుచ్చేరి ప్రజలకు కూడా అండగా ఉంటా: విజయ్

ఢిల్లీ: పుదుచ్చేరి రాజకీయాల్లోనూ తన పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని, ఇక్కడి ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ స్పష్టం చేశారు. మంగళవారం పుదుచ్చేరిలో జరిగిన తన తొలి భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. "రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పుదుచ్చేరిలో మన పార్టీ జెండా కచ్చితంగా ఎగురుతుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కరూర్ విషాద ఘటన నేపథ్యంలో ఈ సభను కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉప్పళం హార్బర్ కాంప్లెక్స్‌లో నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత కేవలం 5,000 మందిని మాత్రమే లోపలికి అనుమతించారు. సభా వేదిక వద్ద భద్రతా ఏర్పాట్లను ప్రశంసించిన విజయ్, తమిళనాడు ప్రభుత్వం ఇక్కడి వారిని చూసి నేర్చుకోవాలని చురక అంటించారు. ప్రజలే వచ్చే ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వంపై విజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో పలుమార్లు తీర్మానాలు చేసినా పుదుచ్చేరికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కల్పించడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు కల్పించలేకపోయిందని, ఐటీ కంపెనీలను తీసుకురాలేకపోయిందని దుయ్యబట్టారు. కారైకాల్ ప్రాంతం అభివృద్ధికి పూర్తిగా దూరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగితంపై తమిళనాడు, పుదుచ్చేరి వేర్వేరు రాష్ట్రాలుగా ఉన్నా, మనమంతా ఒకే కుటుంబం అని విజయ్ అన్నారు. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ.. సరైన పార్కింగ్ సౌకర్యాలు, పబ్లిక్ టాయిలెట్లు లేవని, దేశంలో సరైన రేషన్ షాపుల వ్యవస్థ లేని ఏకైక ప్రాంతం పుదుచ్చేరి అని విమర్శించారు. తన రాజకీయ ప్రస్థానం తమిళనాడుకే పరిమితం కాదని, పుదుచ్చేరి హక్కుల కోసం కూడా పోరాడతానని విజయ్ హామీ ఇచ్చారు.

## ఇండిగో సంక్షోభం.. రంగంలోకి దిగిన కేంద్రం..
## ఎయిర్‌పోర్టులకు ప్రత్యేక బృందాలు

ఢిల్లీ: ఇండిగో విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల కార్యకలాపాలపై 24 గంటల సమీక్షను ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, ప్రయాణికుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులను ప్రధాన విమానాశ్రయాలకు పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ విషయంపై రామ్మోహన్ నాయుడు 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. "డిసెంబర్ 3వ తేదీ నుంచి ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు మొదలైనప్పటి నుంచి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాయి," అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిణామాలను "అసాధారణ పరిస్థితి"గా అభివర్ణించిన ఆయన, ఉన్నతస్థాయిలో తక్షణ జోక్యం అవసరమని స్పష్టం చేశారు. ఇటీవల తమ మంత్రిత్వ శాఖ, డీజీసీఏ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎయిర్‌పోర్టులకు వెళ్లి తనిఖీలు చేయాలని, ప్రయాణికులతో మాట్లాడి వారి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, ఎయిర్‌లైన్ సిబ్బంది సేవలపై ఆరా తీయాలని సూచించారు. ప్రయాణికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, గత కొన్ని రోజులుగా కార్యాచరణ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీంతో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రధాన విమానాశ్రయాల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ప్రయాణికులు సోషల్ మీడియాలో భారీ క్యూలు, చెక్-ఇన్ ప్రక్రియలో జాప్యం, విమానాల సమాచారంపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి అధికారుల నివేదికలు అందిన తర్వాత, రానున్న 24 గంటల్లో మంత్రిత్వ శాఖ సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసే అవకాశం ఉంది.

## ఇందిరమ్మ చీరలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు కొండా సురేఖ

హైదరాబాద్: 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇందిరమ్మ చీరలో విచ్చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించిన ఇందిరమ్మ చీరను ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో నాణ్యత లేని చీరలను పంపిణీ చేసిందని ఆరోపించారు. వాటిని మహిళలు ధరించడానికి వీలులేని విధంగా ఉన్నాయని అన్నారు. తమ ప్రభుత్వం నాణ్యతతో కూడిన చీరలను అందించిందని, అందుకే మంత్రులు, మంత్రుల భార్యలు ఇందిరమ్మ చీరలు ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు. సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని తాను గ్లోబల్ సమ్మిట్‌కు ఈ చీరను ధరించి వచ్చానని అన్నారు. తమది ఇందిరమ్మ పాలన అని కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను గోబెల్ సమ్మిట్ అంటూ విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని అభివృద్ధిని తమ ప్రభుత్వం చేస్తుంటే జీర్ణించుకోలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సదస్సు ద్వారా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని, ఈ పెట్టుబడులను రేవంత్ రెడ్డి ఇంట్లోనే, మంత్రుల ఇళ్లలోనో దాచుకోబోమని అన్నారు. పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.

## ఏపీకి 8 మంది ఐఏఎస్‌ల కేటాయింపు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2024 బ్యాచ్‌కు చెందిన 8 మంది ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయిస్తూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అధికారికంగా లేఖ ద్వారా సమాచారం అందించింది. దేశవ్యాప్తంగా ఈ బ్యాచ్‌లో మొత్తం 179 మంది ఐఏఎస్‌లుగా ఎంపిక కాగా, వారిలో 8 మందిని ఏపీకి కేటాయించారు. రాష్ట్రంలో పరిపాలనను మరింత వేగవంతం చేసి, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ కొత్త అధికారులు దోహదపడనున్నారు. త్వరలోనే వీరంతా రాష్ట్ర ప్రభుత్వంలో విధుల్లో చేరనున్నారు. ఏపీ క్యాడర్‌కు కేటాయించిన వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నారు. బన్నా వెంకటేశ్, ఏఆర్ పవన్ తేజ (ఆంధ్రప్రదేశ్), కె. ఆదిత్య శర్మ, చింతకింది శ్రవణ్ కుమార్ రెడ్డి (తెలంగాణ)లకు ఏపీ క్యాడర్ లభించింది. వీరితో పాటు హరి ఓం పాండియా (రాజస్థాన్), నమ్రతా అగర్వాల్ (హరియాణా), ప్రియ (ఢిల్లీ), సుయష్ కుమార్ (ఉత్తరప్రదేశ్) కూడా ఏపీకి రానున్నారు. అదే సమయంలో, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు అధికారులను ఇతర క్యాడర్లకు కేటాయించినట్లు డీవోపీటీ తన లేఖలో స్పష్టం చేసింది. చెన్నంరెడ్డి శివగణేష్‌రెడ్డిని ఏజీఎంయూటీ (అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరం, కేంద్ర పాలిత ప్రాంతాలు) క్యాడర్‌కు, పి.సురేశ్ ను తెలంగాణ క్యాడర్‌కు కేటాయించారు.

# 2.43 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఆమోదం

మొదటి పేజీ తరువాయి

ప్రముఖ సంస్థలు, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ముందుకు రావడంతో రాష్ట్ర అభివృద్ధితో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. ప్రత్యేకంగా, పునరుత్పాదక ఇంధనం, బయోటెక్, సినిమా నిర్మాణం, మీడియా, విద్య, టెక్నాలజీ వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు రావటం విశేషం.

ప్రధాన పెట్టుబడులు:

భారత్ ఫ్యూచర్ సిటీలో బ్రుక్‌ఫీల్డ్ యాక్సిస్ వెంచర్స్ కూటమి - రూ. 75 వేల కోట్లతో గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, డీప్‌టెక్ హబ్ ఏర్పాటు చేయనుంది. పునరుత్పాదక విద్యుత్తు, ఈవీ ఇన్‌ఫ్రా విస్తరణకు విన్ గ్రూప్ - రూ. 27,000 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. ఎస్ఐడిబిఐ స్టార్టప్?లకు రూ.1,000 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు రూ. 1000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈవ్ రెన్ యాక్సిస్ ఎనర్జీ రూ.31500 కోట్లతో సోలార్ పవర్ , విండ్ పవర్ మెగా ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. మేఘా ఇంజనీరింగ్? గ్రూప్ రూ.8 వేల కోట్లతో సోలార్, పంప్డ్ స్టోరేజ్, ఈవీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. ఏరోస్పేస్ డిఫెన్స్ రంగాల్లో ఎమ్మార్వోతో పాటు కార్గో విస్తరణకు జీఎంఆర్ గ్రూప్ రూ. 15,000 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. డిఫెన్స్, ఏవియానిక్స్ తయారీకి అపోల్? మైక్రో సిస్టమ్ లిమిటెడ్ రూ.1,500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. సోలార్? ఎరోస్పేస్, డిపెన్స్ రంగంలో మిస్సైల్ భాగాలు, ఏరో ఇంజన్ స్ట్రక్షర్?కు రూ. 1,500 కోట్లు, ఎంపీఎల్ లాజిస్టిక్స్ కంపెనీ రూ.700 కోట్లు, టీవీఎస్ ఐఎల్ పీ రూ.200 కోట్లు పెట్టుబడులపై ఒప్పందాలు కుదిరాయి. రెన్యూసిస్, మిడ్‌వెస్ట్, అక్షత్ గ్రీన్‌టెక్ ఎలక్ట్రానిక్స్ హైడ్రోజన్ టెక్ విస్తరణకు రూ. 7,000 కోట్లు పెట్టుబడులు పెడుతాయి. డిస్ట్రిబ్యూషన్ హైడ్రోటెక్ రంగంలో సాహీటెక్ ఇండియా రూ. 1,000 కోట్లు. ఇంటిగ్రేటెడ్ స్టీల్? ప్లాంట్? ఏర్పాటుకు కృష్ణా పవర్ యుటిలిటీస్ రూ. 5,000 కోట్లు, సిమెంట్ రంగ విస్తరణకు అల్ట్రా బ్రైట్ సిమెంట్స్, రెయిన్ సిమెంట్స్ రూ.2000 కోట్లకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. సీతారాం స్పిన్నర్స్ రూ.3 వేల కోట్లతో టెక్స్‌టైల్? యూనిట్? నెలకొల్పనుంది. షోలాపూర్? తెలంగాణ టెక్స్‌టైల్? అసోసియేషన్ అండ్? జీనియస్ ఫిల్టర్స్ పవర్? లూమ్? టెక్నికల్? యూనిట్ కు రూ. 960 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై దేశీయ, అంతర్జాతీయ విశ్వాసానికి నిదర్శనమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్? రెడ్డి గారు అభిప్రాయపడ్డారు. ఇక్కడ పెట్టే ప్రతి రూపాయి పెట్టుబడి నాణ్యమైన ఉపాధి అవకాశంగా, మౌలిక సదుపాయాలుగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. డీప్‌టెక్ సిటీ నుండి టెక్స్‌టైల్? యూనిట్? వరకు అన్ని రంగాల్లో పెట్టుబడుల ఒప్పందాలు, వైవిధ్యమైన పరిశ్రమల స్థాపనకు కంపెనీలు ముందుకు రావటం తెలంగాణ సుస్థిర పరిశ్రమల విధానాన్ని ప్రపంచానికి చాటిచెపుతోంది మంత్రి శ్రీధర్?బాబు అన్నారు. తొలి రోజున ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ రూ.41 వేల కోట్ల ఒప్పందాలు చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెందిన టీఎమ్‌టిజీ (ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్) సంస్థ హైదరాబాద్‌లో అంతర్జాతీయ మీడియా, స్మార్ట్ టెక్నాలజీ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ప్రతిపాదించింది. ఈ మెగా డిజిటల్ మీడియా హబ్ ఏర్పాటుతో వేలాది మంది ఉద్యోగాలు రానున్నాయి. ముకేశ్ అంబానీ ఆధ్వర్యంలోని రిలయన్స్ సంస్థ తెలంగాణలో వన్యప్రాణి సంరక్షణ మరియు జంతు సంక్షేమ కేంద్రం "వంతారా" ఏర్పాటు చేయనుంది. ఇది ఆసియాలో అతిపెద్ద ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకోనుంది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్‌కు చెందిన సల్మాన్‌ఖాన్ వెంచర్స్ ఇండస్ట్రీస్?? రూ.10,000 కోట్లతో రాష్ట్రంలో ప్రత్యేక టౌన్‌షిప్, ఫిల్మ్ అండ్? టెలివిజన్ స్టూడియో నిర్మించనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇందులో వినోద వసతులు కల్పించనుంది. ప్రముఖ సంస్థ అథిరత్ హోల్డింగ్స్ రాష్ట్రంలో 25 కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్లు నెలకొల్పనుంది. వీటిని స్థాపించేందుకు రూ. 4,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. రాష్ట్రంలో పర్యావరణహిత ఇంధన ఉత్పత్తి, గ్రామీణ ఉపాధి పెంపునకు ఇవి కీలకంగా మారనున్నాయి. అపోలో గ్రూప్ హైదరాబాద్‌లో అత్యాధునిక విశ్వవిద్యాలయం, వైద్య విద్య మరియు పరిశోధనా కేంద్రం నిర్మాణానికి రూ. 800 కోట్లు పెట్టనుంది. ఇది భవిష్యత్తు ఆరోగ్య విద్యా రంగానికి కొత్త దిశను చూపనుంది. అంతర్జాతీయ మోటార్‌స్పోర్ట్స్ సంస్థ సూపర్‌క్రాస్ ఇండియా తెలంగాణలో ప్రపంచ స్థాయి రేసింగ్ ట్రాక్ మరియు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఇది స్పోర్ట్స్ టూరిజం అభివృద్ధికి దోహదం చేయనుంది. యూనివర్సిటీ ఆఫ్ లండన్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఆధునిక నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీంతో రాష్ట్రంలో యువతకు అంతర్జాతీయ విద్యా అవకాశాలు లభిస్తాయి.

## రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025 జరుగుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఏర్పాటు చేసిన కార్యక్రమం నుంచి తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, ఇతర మంత్రివర్గ సహచరుల సమక్షంలో గ్లోబల్ సమ్మిట్ వేదికగా జరుపుకోవడం శుభ పరిణామమని ముఖ్యమంత్రి గారు అన్నారు. ప్రజలు గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులు, దేశ పారిశ్రామిక వేత్తలకు ఈ సందర్భంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ప్రజల ఆలోచనలను, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీల ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రతినిత్యం తెలంగాణ తల్లిని స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ఒక బలమైన సంకల్పంతో నిర్ణయం తీసుకుని ఈ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టింది. యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారి ఆధ్వర్యంలో ఆనాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి నేతృత్వంలోని ప్రభుత్వం 9 డిసెంబర్ 2009 న తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని ప్రకటన చేసిన మంచి రోజు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను ప్రతిబింబిస్తూ తీసుకున్న ఆ నిర్ణయం ఈ ప్రాంత ప్రజలకు సంతోషాన్ని ఇవ్వడమే కాకుండా ఆత్మగౌరవాన్ని అందించాయి. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిసెంబర్ 9 కి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి 60 సంవత్సరాల ప్రజల బలమైన ఆకాంక్షను నెరవేర్చిన పర్వదినాన్ని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించి, ప్రతి ఏటా డిసెంబర్ 9 తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలను జరుపుకుంటున్నాం. గతేడాది రాష్ట్ర పరిపాలన కేంద్రమైన సచివాలయంలో ఆవిష్కరించుకుని ఒక స్ఫూర్తిని తీసుకొచ్చాం. ఈరోజు అన్ని జిల్లా కలెక్టరేట్లలో ఆవిష్కరించుకున్నాం. స్వరాష్ట్ర కల నిజమై, తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు నిటారుగా నిలబడి సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా రూపుదిద్దుకుంటున్నది.." అని అన్నారు.

## కేసీఆర్ అంటే పోరాటం.. రేవంత్ అంటే వెన్నుపోటు: హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం అని, రేవంత్ అంటే వెన్నుపోటు.. రేవంత్ అంటే ద్రోహం అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్ రావు.. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. 'డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకున్నాం. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన లేదు. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదు. తెలంగాణ ఉద్యమంలో ఈ 3 రోజులు చాలా కీలకమైనవి. నిమ్స్‌లో కేసీఆర్ 11 రోజులు ఆమరణ దీక్ష దేశారు. కేసీఆర్ దీక్ష ఫలితం డిసెంబర్ 9న ప్రకటన వచ్చింది. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా?. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా?. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం. దీక్ష లేకపోతే తెలంగాణ ప్రకటనే రాదు. ప్రకటన వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, దీక్ష ఫలితం. కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం. రేవంత్ అంటే వెన్నుపోటు.. రేవంత్ అంటే ద్రోహం. రాజీనామాలు చేయాలంటే జీరాక్స్‌లు ఇచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి. జై తెలంగాణ అంటే తుపాకీతో కాలుస్తా అని రైఫిల్ పట్టుకున్న వ్యక్తి రేవంత్. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు. ఈ రోజు తెలంగాణ తల్లిని మారుస్తున్నారు. రేవంత్ సృష్టించిన తల్లిని పెడుతున్నారు. తెలంగాణ ఉద్యమం, భావోద్వేగాల మధ్య పుట్టిన తల్లి తెలంగాణ తల్లి. తెలంగాణ తల్లిని ఊరూరా ప్రజలే పెట్టుకున్నారు. తెలంగాన ఉద్యమంలో పుట్టిన తల్లిని మార్చే హక్కు రేవంత్‌కు లేదు. రేవంత్ తెలంగాణ ప్రజల తలరాతలు మారుస్తా అన్నాడు. ప్రజల తలరాతలు మార్చలేదు కానీ, తెలంగాణ తల్లిని మాత్రం మార్చాడు. ఎరువులు, విత్తనాల కొరత సృష్టించాడు. ధరలు పెంచాడు. రైతుబంధు ఎగ్గొట్టాడు. రైతుబీమాకు డబ్బులు కట్టలేదు. మహిళలను ఆగం చేశాడు. రాష్ట్రాన్ని ఆగం చేశాడు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నాడు. రవీంద్రభారతి అవార్డుల కంటే రామోజీ ఫిలింసిటీ అవార్డు గొప్పదని అంటున్నాడు. రవీంద్రభారతిలో దాశరథి, కాళోజీ, గద్దరన్న అవార్డులు ఇస్తారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి. హైదరాబాద్‌కు ట్రంప్ రోడ్డు అని పేరు పెడుతాడంటా. తెలుగు పిల్లలను జైళ్లలో వేసినందు ట్రంప్ పేరు పెడతావా?. మన దేశాన్ని ఇబ్బంది పెట్టి వ్యాపార సంస్థలు మూతపడి, పిల్లల ఉద్యోగాలు ఊడగొట్టినందుకు ట్రంప్ పేరు పెడుతావా?. హైదరాబాద్ పిల్లలు ఉద్యోగాలు రాక అమెరికాలో నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు ట్రంప్ ఫీజులు పెంచారు. రేవంత్ రెడ్డి నాడు సోనియా గాంధీని బలి దేవత అన్నాడు. 500 మంది పిల్లల చావుకు కారణం సోనియా అన్నాడు. అప్పుడు బలిదేవత.. ఇప్పుడు దేవత అంటున్నాడు. సోనియమ్మ ఇచ్చిన తెలంగాణను వెనక్కి తీసుకున్నందుకు డిసెంబర్ 23న తెలంగాణ విద్రోహ దినం జరుపుకోవాలి' అని హరీశ్ రావు విమర్శించారు.

## రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష...




మొదటి పేజీ తరువాయి

ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై ఈ సమీక్షలో చర్చించారు. ప్రభుత్వ పనితీరులో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రీవెన్స్‌ల పరిష్కార నివేదికను సీఎం ముందుంచారు. గతేడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1 వరకు తమ శాఖకు మొత్తం 5,28,217 ఫిర్యాదులు అందాయని, వాటిలో ఇప్పటికే 4,55,189 పరిష్కరించామని అధికారులు సీఎంకు వివరించారు. మరో 73 వేల ఫిర్యాదులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది జూన్ నుంచి పాలనా సంస్కరణలు, ఆటోమేషన్ ప్రక్రియల కారణంగా గ్రీవెన్స్‌ల పరిష్కారం గణనీయంగా వేగవంతమైందని అధికారులు పేర్కొన్నారు. భూముల రీసర్వే, 22ఏ జాబితాకు సంబంధించిన పురోగతిని అధికారులు చంద్రబాబుకు వివరించారు. రాష్ట్రంలోని 6,693 గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తి చేసి, వివరాలను వెబ్ ల్యాండ్ 2.0 పోర్టల్‌లో నమోదు చేశామని తెలిపారు. రీసర్వేలో పొరపాట్లకు తావులేకుండా రికార్డుల అప్‌డేషన్ ప్రక్రియలు చేపట్టామని, ఇది భూ సంబంధిత సమస్యలను తగ్గించడానికి దోహదపడుతుందని వివరించారు. అదేవిధంగా, 22ఏ జాబితా నుంచి భూములను తొలగించాలని కోరుతూ జూన్ నుంచి ఇప్పటివరకు 6,846 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఎక్స్-సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు, 1954కు ముందు అసైన్డ్ భూములు పొందిన వారి భూములను నిబంధనల ప్రకారం 22ఏ జాబితా నుంచి మినహాయించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పెంచేందుకు రాష్ట్రంలో 2.77 కోట్ల కుల ధృవీకరణ పత్రాలను ఆధార్‌తో అనుసంధానిస్తున్నట్లు అధికారులు చెప్పగా, సీఎం అభినందించారు. దీనివల్ల అనర్హులను గుర్తించడం సులభమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.10,169 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను సీఎంకు వివరించారు. సమీక్ష సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భూ రికార్డుల విషయంలో పూర్తి పారదర్శకత ఉండాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. డిజిటల్ ప్రక్రియలను వేగవంతం చేయడం ద్వారా భూ సంబంధిత వివాదాలను తగ్గించి, పేదలకు వారి హక్కులు అందేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనాన్ని, సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ సంస్కరణలు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## నెహ్రూ అసలైన విశ్వాస పాత్రుడైతే...
## సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీనే: షర్మిల



అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమరయోధులను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన విశ్వాసపాత్రుడైతే, మోదీ సిసలైన విశ్వాస ఘాతకుడని ఘాటుగా విమర్శించారు. స్వాతంత్ర్యం కోసం 12 ఏళ్లు జైలు జీవితం గడిపిన నెహ్రూను, అదే స్వాతంత్ర్య ఫలాలతో 12 ఏళ్లుగా అధికారంలో ఉంటూ రాజభోగాలు అనుభవిస్తున్న మోదీ విమర్శించడం సిగ్గుచేటని షర్మిల అన్నారు. ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా మోదీ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేతల పాత్రను ఆమె ప్రశ్నించారు. "స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత తరం నేతలు ఎక్కడున్నారు? మత ఛాందసవాదులు ఎప్పుడైనా 'వందేమాతరం' అన్నారా? ఆర్ఎస్ఎస్ జాతీయ పతాకానికి సెల్యూట్ చేసిందా? 2002 వరకు ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై జాతీయ జెండా ఎందుకు ఎగరలేదు?" అని షర్మిల నిలదీశారు. వివిధ వ్యవస్థలపై బీజేపీ అజమాయిషీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే నెహ్రూను దోషిగా చిత్రీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 'విభజించు - పాలించు' సిద్ధాంతంతో మోదీ ఓ అభినవ బ్రిటీషర్‌లా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. జాతీయ గీతాన్ని, వందేమాతరం స్ఫూర్తిని ఈ దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని షర్మిల స్పష్టం చేశారు.

## పేపర్ బ్యాలెట్ పద్ధతిలోనే
## ఎన్నికలు జరగాలి: లోక్‌సభలో మిథున్‌రెడ్డి



ఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ను విపక్షాలు వ్యతిరేకిస్తుండడంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో నేడు ఈ అంశంపై చర్చ జరిగింది. అందరికీ సౌకర్యంగా ఉంటే.. ఎస్ఐఆర్ తో మాకు ఎలాంటి ఇబ్బంది లేదని వైఎస్సార్‌సీపీ తరపున ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే.. ఈ చర్చలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై మాట్లాడారు. అందరికీ సౌకర్యంగా ఉంటే.. ఎస్ఐఆర్‌తో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలి. వెబ్ కాస్టింగ్ ఫుటేజీ అన్ని రాజకీయ పార్టీలకు అందుబాటులో తీసుకురావాలి. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలనేదే మా అభిమతం.. .. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో సాయంత్రం 6గం. తర్వాత అకస్మాత్తుగా ఓటింగ్ శాతం పెరిగింది. ఆ తర్వాతే సుమారు 51 లక్షల ఓట్లు రికార్డయ్యాయి. మేం ఇచ్చిన ఫిర్యాదుల పైన ఈసీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. విజయనగరం పార్లమెంటులో కౌంటింగ్ సమయంలో 99 శాతం, పోలింగ్ సమయంలో 60 శాతం చార్జింగ్ ఉంది. ఈవీఎంలో చార్జింగ్ ఎలా పెరిగిందని అడిగితే సమాధానం లేదు. వీవీ ప్యాట్ స్లిప్పులు అడిగితే అప్పటికే తగలబెట్టామని చెప్పారు. వెరిఫికేషన్ కోసం ఈవీఎంలు అడిగితే వేరే వాటిని ఇచ్చారు.. .. ఈసీ అధికారుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఫిర్యాదులు చేసిన ఉపయోగం ఉండడం లేదు. హిందూపురం పార్లమెంట్ ఎన్నికల్లో ఒక బూత్ లో మా పార్టీ కికు 472 ఓట్లు వస్తే.. అక్కడే అసెంబ్లీ ఎన్నికలలో మాత్రం ఒక్క ఓటు మాత్రమే వచ్చింది. ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని ఎలన్ మస్క్ సహా అనేక మంది నిపుణులు అంటున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం పేపర్ బ్యాలెట్ తో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అందుకే పేపర్ బ్యాలెట్ సిస్టంలో ఎన్నికలు నిర్వహించాలి. పేపర్ బ్యాలెట్ తో ఎన్నికలు నిర్వహిస్తే అనుమానాలన్నీ తొలగిపోతాయి" అని మిథున్‌రెడ్డి అన్నారు.

## సుపరిపాలనకు వాజ్‌పేయ్ నాంది పలికారు



అమరావతి: బీజేపీ తలపెట్టిన 'అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన' యాత్రను విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు ఎన్డీయే కూటమి నేతలకు పిలుపునిచ్చారు. ఈ నెల 11 నుంచి 25 వరకు జరిగే ఈ యాత్రలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులన్నీ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్‌ను 'రాజకీయ భీష్ముడు'గా అభివర్ణించారు. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయ్ నాంది పలికారని, ఆయన తీసుకొచ్చిన విధానాలు దేశాభివృద్ధికి బలమైన పునాది వేశాయని కొనియాడారు. పోఖ్రాన్-2 అణు పరీక్షలతో ప్రపంచానికి భారత సత్తా చాటారని, కార్గిల్ యుద్ధంలో శత్రువుకు గట్టి సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ఆయన హయాంలో వచ్చిన స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు దేశ గతిని మార్చిందని అన్నారు. వాజ్‌పేయ్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని కూడా చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం ఏది అడిగినా కాదనేవారు కాదు. విధానపరమైన నిర్ణయాలు వేగంగా తీసుకునేవారు" అని తెలిపారు. సుపరిపాలన విషయంలో ఎన్టీఆర్, వాజ్‌పేయ్ ఇద్దరూ ఒకేలా ఉండేవారని, వారి వ్యక్తిత్వాలు విశిష్టమైనవని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా వాజ్‌పేయ్ స్ఫూర్తితోనే దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని చంద్రబాబు అన్నారు. 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారని, యువతకు ఆయన స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. వాజ్‌పేయ్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ యాత్రలో కూటమి నేతలందరూ పాల్గొని ఆయన స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# గ్రామాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## కాంగ్రెస్ జిల్లా నాయకులు తుంబూరు దయాకర్‌రెడ్డి

## వెదుళ్ళచెర్వులో సాలె ఈరమ్మ, బాలాజీ నగర్ తండాలో రమావత్ రమణను గెలిపించాలని పిలుపు

## తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఇన్‌చార్జి విస్తృత ప్రచారం



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని, గ్రామాలను ప్రగతిపథంలో నడిపించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలోని వెదుళ్లచెర్వు, బాలాజీనగర్ తండా పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ వెదుళ్లచెర్వులో సీపీఐ(ఎంఎల్) మద్దతుతో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సాలె ఈరమ్మను, బాలాజీనగర్ తండాలో కాంగ్రెస్ అభ్యర్థి రమావత్ రమణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందని





ఆయన తెలిపారు. పేదలకు ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలను కాంగ్రెస్ ఇప్పటికే అమలు చేసి చూపించిందని దయాకర్‌రెడ్డి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందన్నారు. ఈ సంక్షేమ పథకాలు కేవలం మాటలు కావు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న హామీలు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, జడల నగేష్ గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల మెడికల్ కాలేజీకి రెండు బస్సుల కొనుగోలుకు రూ 80 లక్షల ప్రతిపాదన

## జిల్లా కలెక్టర్‌కు ఎంపీ వంశీకృష్ణ లేఖ


VAMSI KRISHNA GADDAM
MEMBER OF PARLIAMENT
LOK SABHA
PEDDAPALLI CONSTITUENCY

Ph. No: 8008292924
Date: 24-11-2025

LR No. 889 /24-11-2025/ Delhi

To,
The District Collector,
Mancherial District,
Telangana.

Subject: Request for sanction of ₹80 lakhs from MPLADS funds for procurement of 2 buses for Mancherial Medical College.

Respected Sir,

I am writing to formally request the allocation of ₹80 lakhs from my MP Local Area Development Scheme (MPLADS) funds for the procurement of two buses for Mancherial Medical College.

As per current estimation, the cost of one bus is approximately ₹40 lakhs, and hence a total of ₹80 lakhs is required for the purchase of two buses to facilitate essential transportation support for students and staff.

These buses will greatly assist in:
- Student clinical postings and academic field visits,
- Medical outreach and rural health camps,
- Emergency public health situations,
- Daily movement of students and college staff.

In view of the urgent requirement of this facility for medical education and healthcare activities, I kindly request you to initiate the necessary procedures for sanctioning and releasing ₹80 lakhs from MPLADS at the earliest.

Your prompt action and cooperation in this regard will be sincerely appreciated.

Thank you for your consideration.

Yours sincerely,
Vamsi Krishna Gaddam
MP, Peddapalli Constituency

Office of the District Collector Mancherial HQRS IDOC NASPUR

Member of Consultative Committee for the Ministry of Heavy Industries
Member of Standing Committee - Science and Technology
33, Ferozeshah Road, New Delhi - 110001
Email: vamsi.gaddam@sansad.nic.in, Phone No: 8008292924

మంచిర్యాల, పెద్దపల్లి, నేటి శుభోదయ ::: మంచిర్యాల మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపక సిబ్బందికి అత్యవసరమైన రవాణా సదుపాయాలను మెరుగుపరచడానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కీలక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో రెండు బస్సుల కొనుగోలుకు మొత్తం రూ 80 లక్షలు ఎం పి ల్యాండ్స్ నిధుల నుంచి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఎంపీ అధికారికంగా లేఖ సమర్పించారు.

### ఎంపీ వంశీకృష్ణ సమర్పించిన లేఖ ప్రకారం

ప్రస్తుతం ఒక్క బస్సు అంచనా వ్యయం రూ 40 లక్షలు, రెండు బస్సుల కోసం మొత్తం రూ 80 లక్షలు అవసరమని పేర్కొన్నారు. ఈ బస్సులు మెడికల్ విద్యార్థులు, ఇంటర్న్, అధ్యాపక సిబ్బంది ప్రతిరోజూ ఎదుర్కొనే రవాణా సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఆయన స్పష్టం చేశారు.

### ఈ బస్సులు ఉపయోగపడే ముఖ్య అంశాలు

విద్యార్థుల క్లినికల్ పోస్టింగ్స్, అకడమిక్ ఫీల్డ్ విజిట్స్. గ్రామీణ వైద్య శిబిరాలు మరియు మెడికల్ అవుట్‌రిచ్. అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో స్పందన వ్యవస్థ. విద్యార్థులు మరియు సిబ్బందికి రోజువారీ రవాణా. మెడికల్ కాలేజీ అభివృద్ధి, విద్యార్థుల శిక్షణా ప్రమాణాల పెంపు, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణలో ఈ బస్సులు కీలకమని ఎంపీ పేర్కొన్నారు. మెడికల్ రంగానికి తక్షణ అవసరమైన ఈ సౌకర్యాన్ని ఆలస్యం చేయకుండా త్వరితగతిన ఎం పి ల్యాండ్స్ నిధుల మంజూరు విడుదల ప్రక్రియను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను ఎంపీ వంశీకృష్ణ కోరారు.

# భారత పార్లమెంట్ లో ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి ప్రస్తావన అభినందనీయం




న్యూఢిల్లీ, నంద్యాల, నేటి శుభోదయ ::: భారత పార్లమెంట్ చరిత్రలో బ్రిటిష్ వారిపై తొలి తిరుగుబాటు నేత, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కీ.శే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గురించి పార్లమెంట్లో మొట్టమొదటిసారిగా గళమెత్తిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, రాయలసీమ ముద్దుబిడ్డ డాక్టర్ బైరెడ్డి శబరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. వందేమాతరం గురించి సోమవారం పార్లమెంట్ లో చర్చిస్తూ రాయలసీమ ప్రాంతంలో పుట్టి బ్రిటిష్ వారిపై దేశంలోనే మొదట తిరగబడ్డ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గురించి ప్రస్తావించడం రాయలసీమకే కాకుండా దేశానికే గర్వకారణమని రాయలసీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ రాథోడ్ మంగళవారం అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కార్యక్రమాలు మన రాయలసీమ ప్రాంతంలో అక్కడక్కడ నిర్వహిస్తున్న మనం ఇప్పుడు పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆ చరిత్రను మొట్ట మొదటిసారిగా పార్లమెంట్ లో గలం వినిపించడంతో దేశానికే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గురించి పరిచయం చేసిన ఘనత రాయలసీమ ముద్దుబిడ్డ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికే దక్కుతుందని సీమ కృష్ణ అన్నారు.

# ప్రతి అభ్యర్థి బాధ్యతగా వ్యవహరించాలి : పోలీస్ కమిషనర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ప్రతి అభ్యర్థి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ మండలం ఎన్నికలలో సర్పంచ్ గా నామినేషన్ వేసిన అభ్యర్థులకు అవగాహన



కార్యక్రమాన్ని రామ్ లీలా ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ



నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏసీపీ తిరుపతి రెడ్డి, ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఎంఆర్వో రామ్ ప్రసాద్, ఎంపిడివో రవికుమార్, శ్రీనివాస్ రావు, సిఐ రాజు, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు రెండు వేల మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాట్లు

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సాయుధ పోలీసు బలగాలు

## 953 కేసుల్లో 6403 మందిని తహసిల్దార్ ఎదుట బైండోవర్

## బెల్ట్ షాప్ లో విక్రయిస్తున్న 12 లక్షల విలువ చేసే 12 వందల లీటర్ల మద్యం సీజ్

## 16 సరిహద్దు చెక్ పోస్టుల ద్వారా విస్తృత తనిఖీలు

## ఎన్నికలలో 5 ఎఫ్ఎస్టీ, 15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో రెండు వేల మందితో భారీగా పోలీసు భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎన్నికలలో పోలీసుల విధివిధానాలపై దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్ కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇప్పటికే మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సాయుధ పోలీసు బలగాలను మోహరించినట్లు తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలు, 5 ఎఫ్ఎస్టీ బృందాలు, 15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా కొనసాగుతోందని, డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేలా తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే 953 బైండోవర్ కేసుల్లో 6403 మందిని తాహసిల్దార్ ఎదుట హాజరు పరిచామని పేర్కొన్నారు. జిల్లాలో జరిగే మూడు విడతల పోలింగ్ లో 184 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, వాటిల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ నుంచే పోలీసుల నిఘా పెంచామని, గ్రామంలో ప్రతి కదలికపై ఏసీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. పోలింగ్ రోజున ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహిస్తామని, జిల్లా కేంద్రంల" స్పెషల్ బ్రాంచి, ఇతర సిబ్బందితో 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిదంగా జిల్లా వ్యాప్తంగా 16 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి తనిఖీ కేంద్రం వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం ఉంటుందన్నారు. గ్రామాల్లో అనధికారిక మద్యం నిల్వలు ఏర్పాటు చేసుకున్న మద్యం గొలుసు దుకాణాలపై దాడులు చేసి 12 లక్షల విలువ చేసే 1200 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో తుపాకులు కలిగిన 86 మంది ఆయుధాలను జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లో అప్పగించారని తెలిపారు. 207 మంది రౌడీ షీటర్లు 1100 మంది ట్రబుల్ మంగర్స్ పాతనేరస్తులు కదలికలపై నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికలు జరిగే డివిజన్లలో ఇద్దరు ఏసీపీ స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించాని అన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఆయా ఎన్నికలు జరిగే మండలలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమల్లో ఉంటుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం గ్రామాల వారీగా భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### గ్రామ పంచాయతీ పోలింగ్ కు పోలీస్ బందోబస్త్ అడిషనల్ డీసీపీలు

ప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, వసుంధర యాదవ్, శ్రీనివాసులు, మహేష్, సాంబరాజు,సత్యనారాయణ, సర్వర్, సుశీల్ సింగ్, నర్సయ్య తో పాటు సిఐలు, ఆర్ ఐలు, ఎస్సై లు పోలీస్, హెూంగార్డ్ సిబ్బంది మొత్తం 2000 మంది బందోబస్త్ లో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ నెల 11 న నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని మొదటి విడత పోలింగ్ జరిగే కొణిజర్ల, రఘునాథపాలెం, బోనకల్లు, వైరా, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 5:00 గంటల నుండి గురువారం పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటించే వరకు అంక్షలు అమలులో వుంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పోలీస్ కమిషనర్ అన్నారు. ఎవరూ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా, అతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు, ఫారెస్ట్, కేంద్ర బలగాలు హెూంగార్డులు, ఎస్పిఓ లకు నిషేధ అంక్షలు నుంచి మినహాయింపు వుంటుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ, పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు. పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం, ఊరేగింపులు చేయడం నిషేధం. పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు,మారణాయుధాలతో సంచరించడం నిషేధం. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం. వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం, చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధం.

# ఘనంగా రెండవ రోజు తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047

## 2036 ఒలంపిక్స్ లో అధిక పథకాల లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెలంగాణ

## తెలంగాణ ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సదస్సులో మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047 లో భాగంగా తెలంగాణ ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సదస్సు లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడా విధానంలో సంస్కరణలు తీసుకొస్తూ క్రీడా పాలసీని ప్రకటించడం







జరిగిందని తెలిపారు. 2036 ఒలంపిక్స్ లో, అంతర్జాతీయ స్థాయి పోటీలో తెలంగాణ క్రీడాకారుల ప్రాతినిధ్యం పెంచే లక్ష్యంగా పాలసీని అమలు చేస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ పెద్దలతో కమిటీ సభ్యులుగా తెలంగాణ స్పోర్ట్స్ హబ్ ను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ క్రీడా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నిధుల సమీకరణ కోసం స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీని నూతనంగా ఏర్పాటు చేశామని మంత్రి తెలియజేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ద్వారా పాఠశాల స్థాయి నుండే క్రీడా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా బాలికలకు, పారా అథ్లెట్ ల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్లోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు లౌబరో యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ వంటి సంస్థలను భాగస్వాములుగా చేసే ప్రక్రియ








కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణలోనే 119 నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలు, గ్రామాల్లో క్రీడా మైదానాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వెయ్యి ఎకరాల్లో శాటిలైట్ స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేసి తద్వారా ఒలంపిక్, అంతర్జాతీయ స్థాయి క్రీడా ఈవెంట్లకు ఆతిథ్య కేంద్రంగా హైదరాబాదును తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. స్పోర్ట్స్- టెక్ స్టార్టప్ లు టూరిజం లాంటివి అన్నీ టీ- హబ్, టి.ఎస్- ఐ పాస్ భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నాయన్నారు. అథ్లెట్ ల సంక్షేమానికి మా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వారికోసం గ్రేడెడ్ ఇంటెన్సివ్ లు, ఇన్సూరెన్సు, గురువందనం లాంటి స్కీములు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. క్రీడా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం కోచింగ్ మౌలిక సదుపాయాలు ఇన్నోవేషన్ అథ్లెట్ డెవలప్మెంట్ రంగాల్లో తోడ్పాటుకు భాగస్వాములు కావడానికి ఈ వేదిక ద్వారా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సదస్సులో మైనారిటీ శాఖ మంత్రి, ఇండియన్ క్రికెట్ టీం మాజీ కెప్టెన్ అజారుద్దీన్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.పీ జితేందర్ రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి,స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, మాజీ క్రికెటర్లు అనిల్ కుంబ్లె,అంబటి రాయుడు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పుల్లెల గోపీచంద్ పీ.వీ సింధు, జ్వాలా గుత్తా, స్పోర్ట్స్ సీనియర్ జర్నలిస్ట్ బాలా మజుందార్, స్పోర్ట్స్ హబ్ మెంబర్ వితాదాని తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల పోలింగ్ రోజున వేతనం తో కూడిన సెలవు

### కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఖమ్మం జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ (డీసీఎల్) కె. విజయభాస్కర్ రెడ్డి మంగళవారం కీలక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఎన్నికలు జరుగుతున్న పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ ఆఫీసులు, షాపులు, వాణిజ్య సంస్థలు, ఇతర పరిశ్రమల యజమానులు తమ ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని ఆదేశించారు. ఆయా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సెలవుతోపాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈనెల 11వ తేదీన తొలి దశ ఎన్నికలు జరుగుతున్న కొణిజర్ల, రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలాల్లో విధిగా ఆయా సంస్థల నిర్వాహకులు తమ కార్మికులకు, సిబ్బందికి సెలవు ఇవ్వాలని డీసీఎల్ సూచించారు. అదేవిధంగా 14వ తేదీన రెండో దశ ఎన్నికలు జరగనున్న కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లోని సంస్థలు కూడా తమ వద్ద పనిచేసేవారికి సెలవు ఇచ్చే అంశాన్ని విధిగా పాటించాలన్నారు. ఇక 17వ తేదీన తుది దశ ఎన్నికలు జరగనున్న ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూరు, సింగరేణి(కారేపల్లి) మండలాల్లోని వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు సెలవు ఇచ్చి వారు ఓటు హక్కు వినియోగించు కునేందుకు సహకరించా లని స్పష్టం చేశారు. ఓటు హక్కు వినియోగించు కున్న ఉద్యోగులకు ఏ విధంగానూ జీతం కట్ చేయరాదని డీసీఎల్ విజయభాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్, తెలంగాణా షాప్స్, ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిందేనని అన్నారు. కార్మికుల, ఉద్యోగుల ఓటు హక్కు వినియోగానికి ఆటంకం కలిగించినా, సెలవు, సమయం ఇవ్వకపోయినా తీవ్రంగా పరిగణిస్తా మన్నారు. ఈ అంశంలో ఫిర్యాదులు అందితే సంబంధిత సంస్థపై, పరిశ్రమపై, షాపుపై చట్టప్రకారం చర్యలు తప్పవని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కె .విజయభాస్కర్ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పారిశ్రామిక పార్కులకు ప్రాధాన్యం

### – ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశవ్యాప్తంగా మొత్తం 4,597 పారిశ్రామిక పార్కులు ఉండగా, అందులో అత్యధికంగా 638 పారిశ్రామిక పార్కులు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నట్లు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వెల్లడించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలోని పారిశ్రామిక పార్కుల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ఆయా రాష్ట్రాల విధానాలకు అనుగుణంగా వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయబడు తున్నాయని, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వం, పరిశ్రమలు మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డిపిఐఐటి), ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు ద్వారా కేంద్రం తన వంతు తోడ్పాటు అందిస్తోందని కేంద్ర మంత్రి తెలిపారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరిక మేరకు ఆంధ్ర ప్రదేశ్ సహా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటు చెయ్యబడ్డ పారిశ్రామిక పార్కుల వివరాలను మంత్రి సభకు వెల్లడించారు. కేంద్ర మంత్రి రాతపూర్వకంగా పార్లమెంటుకు సమర్పించిన వివరాల ప్రకారం 638 పారిశ్రామిక పార్కులతో ఆంధ్ర ప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, 527 పారిశ్రామిక పార్కులతో మహారాష్ట్ర రెండో స్థానంలో, 460 పారిశ్రామిక పార్కులతో రాజస్థాన్ మూడో స్థానంలో ఉన్నాయి. ప్రస్తుతం తెలంగాణ (వరంగల్) సహా దేశంలోని ఏడు రాష్ట్రాల్లో మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ రీజియన్ అండ్ అప్పెరల్ పార్కుల ఏర్పాటు జరుగుతోందని మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రిని కోరారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన





• ఖమ్మం, నేటి శుభోదయ ::: కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ నీ యువత ఆదర్శంగా తీసుకోవాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ: శివాజీ మహారాజ్ నీ యువత ఆదర్శంగా తీసుకోవాలి అని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు.ఇందూరు పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ 2026 క్యాలెండర్ ను మంగళవారం క్యాంపు కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ప్రతి హిందూ వారి ఇంట్లో ఫోటో ఉండాలని.ప్రతి గ్రామంలో శివాజీ మహారాజ్ నీ యువత ఆదర్శంగా తీసుకోవాలని,ధర్మ రక్షణ దేశ రక్షణ కొసం యువత ఆలోచనా చేయాలని,ధర్మము,గుళ్ళు గోపురాలు ఉన్నాయంటే దానికి కారణం చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో శివాజీ మహారాజ్ సేవాసమితి అధ్యక్షులు లక్ష్మణ్ శివాజీ మాట్లాడుతూ ప్రతి హిందూ గుండెల్లో శివాజీ మహారాజ్ ఉన్నాడు అని,ప్రతి గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాలను ఏర్పరుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో త్రిమూర్తి పవన్,రాజు సుబేదార్,ప్రణయ్,విజయ్ కుమార్,సాయి,చందు,సుకుమార్,మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో

## విద్యార్థినికి సైకిల్ వితరణ




వైరా నేటి శుభోదయ: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాల పుల్లారావు లయన్ శ్రీమతి మహాలక్ష్మి దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా వైరా కి చెందిన హేమశ్రీ కు సైకిల్ ను అందించారు. అనంతరం కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమము లో లయన్ లగడపాటి ప్రభాకరరావు జిల్లా మార్కెటింగ్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆదుకోవటం గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటుంది అని తెలిపారు. ఈకార్యక్రమము లో డిస్ట్రిక్ట్ విజన్ కో ఆర్డినేటర్ లయన్ శ్యాం బాబు ఉంద్రు, డిసి లయన్ శ్రీమతి ఉంద్రు వరలక్ష్మి, మరియు ట్రెజరర్ గంగవరపు కిషన్ రాయ్, సెక్రటరీ వుయ్యూరు రామకృష్ణ గోపి,లయన్స్ ఐ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో వైన్ షాపులు బంద్

### మూడు విడతల్లో మద్యం నిషేధం

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలపై అధికారులు కఠిన నిషేధం విధించారు. పోలింగ్ ప్రక్రియలో ఎటువంటి ఉద్రిక్తతలు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది.

### మొదటి విడత, డిసెంబర్ 9 నుంచి నిషేధం

డిసెంబర్ 11న జరగనున్న తొలి విడత ఎన్నికలకు సంబంధించి, డిసెంబర్ 9 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ముగిసి, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు తొలి విడత ప్రాంతాల్లోని అన్ని మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4,236 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది.

### రెండవ విడత, డిసెంబర్ 12-14 వరకు

డిసెంబర్ 14న జరిగే రెండవ విడత పోలింగ్ కోసం డిసెంబర్




12 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 14 ఫలితాలు వచ్చేంత వరకు ఆయా గ్రామాల్లో మద్యం నిషేధం అమలు ఉంటుంది.

### మూడవ విడత, డిసెంబర్ 15-17 వరకు

మూడవ విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరుగుతాయి. దీంతో సంబంధించి, డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 17 ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ప్రాంతంలోని అన్ని వైన్ షాపులు, బార్లు పూర్తిగా మూసివేయాలని అధికారులు స్పష్టం చేశారు.

### బార్లు, రెస్టారెంట్ల మీద కూడా ఆంక్షలు

### ఈ నిషేధం కేవలం వైన్ షాపులకే పరిమితం కాదు

బార్లు,మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు. ఈ నిషేధానికి లోబడి ఉంటాయని కలెక్టర్లు స్పష్టంగా తెలియజేశారు.

### - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఎవరైనా దుకాణాలు దొంగచాటుగా మద్యం విక్రయించినా, లేదా నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఎన్నికల ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచినట్లు వెల్లడించారు.

### - ఎన్నికలకు ఉత్సాహం

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు, అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలతో గ్రామాల భవిష్యత్తు రూపుదిద్దుకోనుంది. పోలింగ్ జరిగిన రోజే సాయంత్రం ఫలితాలను ప్రకటించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# తెలంగాణకు తల్లి వంటిది సోనియమ్మ

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి

### జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించనిదగిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్,కార్పొరేటర్ లకావత్ సైదులు, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,భానోత్ రాజు, బిక్షపతి రాథోడ్, రాష్ట్ర యస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చిన్నారావు,నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, షేక్ అబ్బాస్ బేగ్, పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ 1946 డిసెంబర్ 9న ఇటలీలో జన్మించిన సోనియా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారని, రాజీవ్ మరణానంతరం ఆమె భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టారనీ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా ఆమె రికార్డు సృష్టించారని, 1998లో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆమె, తన నాయకత్వ పటిమతో పార్టీకి కొత్త ఊపిరి పోశారన్నారు.ఆమె సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండుసార్లు (2004, 2009) కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకుందని ఒకానొక దశలో దేశంలోని 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటంలో ఆమె కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఆమె విదేశీ మూలాల అంశంపై శరద్ పవార్, పి.ఎ. సంగ్మా వంటి నేతల నుంచి వ్యతిరేకత ఎదురైనప్పటికీ, పార్టీ శ్రేణుల మద్దతుతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు అని అన్నారు .రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో ఇటాలియన్ యాసతో హిందీ మాట్లాడిన సోనియా, అనతికాలంలోనే భారత రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన శక్తిగా ఎదిగారని, వయసు, ఆరోగ్య కారణాల దృష్ట్యా 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న సోనియా గాంధీ, ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగుతున్నట్టు తెలిపారు.పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్‌కు మార్గనిర్దేశం చేస్తూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు సోనియమ్మ కృషిని కొనియాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆమె పుట్టిన రోజును తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరుపుకోవడం శుభపరిణామం అని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,మూడుముంతల గంగరాజు యాదవ్,ముళ్ళపూడి సీతారాములు, భూక్యా సురేష్ నాయక్, కిషోర్, హరి నాయక్,పర్వత శ్రీనివాస్,సంగయ్య, లింగాల రవికుమార్, కిషన్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, విప్లవ కుమార్, బండి నాగేశ్వరరావు,పుల్లారావు, తూములూరి లక్ష్మీ నరసింహారావు, యశ్వంత్, యాసిన్,మహమూద్, ఏపూరి మల్లిఖార్జునరావు,గుమ్మా రోశయ్య, కావేటి నారాయణ, రమణ, ఫరీద్ ఖాద్రి, చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మీ,నీలవేణి, దామా స్వరూప,చంద్రిక, సుగుణ రాకేష్, కిరణ్ కుమార్,నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.




# మందు..విందు.. ఇంకేముంది చిందులే..!

నిత్యం దావతులు
తొలి విడత
పోలింగ్‌కు కేవలం
ఇవాళ రేపు..
ఓటర్లను మచ్చిక
చేసుకునే పనిలో
అభ్యర్థులు
ఎలాగైనా సరే గెలిచి
తీరాలన్న ఆలోచనలో
పోటీదారులు



## రసవత్తరంగా మారిన పంచాయతీ పోరు..

కేశంపేట (ప్రతినిధి నేటి శుభోదయ): పంచాయతీ ఎన్నికలు రసవత్తర స్థాయికి చేరుకున్నాయి. తొలివిడత పోలింగ్‌కు ఈనెల 11వ తేది కావడంతో కేవలం రెండు రోజుల గడువే ఉంది.దీంతో ప్రచారం తోపాటు ప్రలోభాలు ఊపందుకున్నాయి. మందు.. విందుతో ఓటర్లను ఖుషీ చేస్తున్నారు.షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు, కొందుర్గు,ఫరూక్ నగర్ కేశంపేట చౌదరి గూడెం, నందిగామ మండలాల్లో పోలింగ్ జరగనుంది. ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి. చాలా చోట్ల అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారుల మధ్య పోటీ కనిపిస్తుండగా అక్కడక్కడ బీజేపీ మద్దతుదారుల.., స్వతంత్ర అభ్యర్థులు పోటీలో కనిపిస్తున్నారు. ఎలాగైనా సరే.. ఎంత ఖర్చయినా సరే అనే రీతిలో ముందుకు సాగుతున్నారు. డబ్బులు లేకున్నా మిత్రులు, బంధువుల వద్ద తీసుకోవడమో.. లేదా అప్పు చేసేందుకు సైతం వెనుకాడటం లేదు. ఆరున్నరేళ్ల తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో ఉన్నారు. ఈ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతున్నా ప్రతి అభ్యర్థి ఏదో ఒక పార్టీకి అనుబంధంగానే బరిలోకి దిగుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీదారుల ప్రవర్తన, సేవాభావం, అందుబాటులో ఉండేవారినే ఓటర్లు ఆదరిస్తారు. అయినా ప్రలోభాలు కొనసాగుతున్నాయి. అలాగే కొన్ని గ్రామాలలో బహిరంగంగానే మద్యం, మందు పంపిణీ చేస్తూ డబ్బులతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని సమాచారం. దీంతో గ్రామాల్లో పోలీసుల నిఘా కనిపించడంలేదని ప్రజలు అంటున్నారు.

### చివరి రెండు రోజులే కీలకం

పంచాయతీ ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి. మూడు దశలకు సంబంధించిన నామినేషన్ల పర్వం ముగిసింది. నేటితో చివరి విడత నామినేషన్ల ఉపసంహరణ ముగియనుంది. పోటీ తీవ్రంగా ఉన్న గ్రామాల్లో వారం పది రోజుల నుంచే మందు, విందుతో ముంచెత్తుతున్నారు. కులాలు, యువజన, మహిళా సంఘాల వారీగా మాట్లాడుకుని డబ్బులు పంచుతున్నారు. మొదటి విడత పోలింగ్‌కు రెండు రోజల ముందు డబ్బు, మద్యం పంచేందుకు అభ్యర్థులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం..

### నిత్యం దావతుల్..

అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నిత్యం మందు, విందుతో దావత్‌లు చేస్తున్నారు. కొంత మంది ఏకంగా కిచెన్లు ఏర్పాటు చేసి విందులిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా మధ్యాహ్నం నుంచే ఈ విందు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. దావత్‌లకు ఫాంహౌస్‌లు, వ్యవసాయ క్షేత్రాలు, పంట పొలాలు, రహస్య ప్రదేశాలను ఎంచుకుంటున్నారు. మద్దతు దారులు చేజారి పోకుండా జాగ్రత్త పడుతున్నారు. కొందరైతే ఓటుకు ఇంతని లెక్కలేసి పోలింగ్‌కు ఒకటి రెండు రోజులముందు డబ్బు పంపిణీకి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోతోంది. కొన్ని గ్రామాల్లో ఇళ్లకు నేరుగా మద్యాన్ని చేరవేస్తున్నట్లు సమాచారం.

### కొరవడిన నిఘా!

ప్రస్తుత ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చులను నిఘా విభాగం పెద్దగా పట్టించుకున్నట్లు కనిపిండం లేదు. ఇదే అదనుగా భావించిన అభ్యర్థులు ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికల వ్యయా న్ని తగ్గించడానికి ప్రభుత్వం పరిశీలకులను నియమించినా పోటీదారులు ఖాతరు చేయడంలేదు. బహిరంగంగానే మద్యం, మందు పంపిణీ చేస్తూ డబ్బులతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని తెలుస్తుంది.

నేటి శుభోదయ ప్రతి క్షణం - ప్రజల కోసం తెలుగు దినపత్రిక



# గాయత్రి హాస్పిటల్ లో తనిఖీ

## రిజిస్టర్ డాక్టర్ తో క్లినిక్ నిర్వహించాలి.

## కల్లూరు డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఎం ప్రదీప్ బాబు.



ఏన్కూర్, నేటి శుభోదయం:: కల్లూరు డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం ప్రదీప్ బాబు ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు అందే వైద్య



సేవలు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. అదేవిధంగా ఫార్మసీ రికార్డులను , ఐ ఎల్ ఆర్ లోని వ్యాక్సిన్ లను పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఓవార్త పత్రిక లో ప్రచురితమైన వార్త కథనం "నా రూటే సపరేటు... ఏ అధికారి నా దగ్గరికి రారు"అనే శీర్షిక పై వెంటనే స్పందించి పై అధికారుల సూచనల మేరకు గాయత్రి హాస్పిటల్ లో తనిఖీ నిర్వహించినారు. గాయత్రి హాస్పిటల్ నందు రిజిస్టర్ డాక్టర్ లేకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా హాస్పిటల్ కి ఎలాంటి అనుమతులు లేకపోవడం, ప్రస్తుత నిబంధనలు పాటించకపోవడం, సోషల్ మీడియాలో తప్పుడు ప్రకటనలు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్ని అనుమతుల తో రిజిస్టర్ డాక్టర్ తో మాత్రమే క్లినిక్ నిర్వహించాలని ఆదేశించారు. లేనిచో హాస్పిటల్ ను రద్దు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భూక్య రాములు, హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ ,హెచ్ వి రాణి ,హెల్త్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ చందు ను సన్మానించి అభినందించిన

## వైరా ఎస్సై పుష్పాల రామారావు



వైరా నేటి శుభోదయ: వైరా కి చెందిన ఫోటోగ్రాఫర్ చందు, మొదటి నేషనల్ లెవెల్ ఫోటోగ్రఫీ నిర్వహించిన తెలుగు ఆర్ట్ ఫోటోగ్రఫీ వివిడీ ఫోటోగ్రఫీ సొసైటీ ఆధ్వర్యంలో రెండు రోజులు జరిగిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్ గాంధారి జీవన విధానం శైలి మీద మదర్ అండ్ చైల్డ్ ఛాయాచిత్రం తీసిన ఫోటోకు ప్రముఖ ఫోటోగ్రాఫర్ చందుకి జాతీయస్థాయి సిల్వర్ మెడల్ సాధించాడు. యొక్క పోటీల్లో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర ఒరిస్సా సహ పలు రాష్ట్రాలకు చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన చందు ని వైరా ఎస్సై పుష్పాల రామారావు ట్రైనింగ్ ఎస్సై పవన్ కుమార్ శాలవతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో జాతీయస్థాయిలో అవార్డులు సొంతం చేసుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ అభినందించారు. సన్మానించిన వారిలో ట్రైనింగ్ ఎస్సై పవన్ కుమార్, జర్నలిస్టులు వినోద్ కుమార్ నాగభూషణం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఎన్నికల కోలాహలం...

# ఏరులై పారుతున్న మద్యం....?



వైరా నేటి శుభోదయ: ప్రభుత్వ నిర్ణయం,తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మూడు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేసి ముమ్మర కసరత్తు చేస్తుండగా.. అందులో భాగంగా మొదటి దశ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ పూర్తయి,అక్కడికక్కడ అభ్యర్థులు ప్రచారాల్లో నిమగ్నమై వ్యూహ,వ్యూహాలు పన్నుతూ ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉండగా మరో ప్రక్కన మాత్రం ఎక్కడికక్కడ గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది అనడంలో సందేహంలేని ప్రశ్న. కాగా ఎన్నికల నియమావాలిలో భాగంగా గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకుండా ముందస్తు బైండవర్ చేసి వారిని నియంత్రించడం జరిగింది. కానీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎవరికి వారు విచ్చలవిడిగా మద్యాన్ని గొప్యంగా తెచ్చి ఉచితంగా పంపిణీ చేస్తుండడం గమనార్హం.ఇట్టి మద్యాన్ని ఎక్కడి నుండి కొనుగోలు చేసి తెస్తున్నారోననే సందేహం కూడా రాకుండా, మద్యం సీసాలపై స్టిక్కర్ ఉండదు, కనీసం రసీదు కూడా లేకపోవడంతో ఇట్టి మద్యం ఒరిజినల్ దేనా, లేక కల్తీదా, వేరే రాష్ట్రాల నుండి వచ్చిందా అనే అనుమానాలను ప్రజలు లేవనెత్తుతున్నారు. ఇలా విచ్చలవిడిగా మద్యం గ్రామాల్లో ఏరులై పారుతున్నా సంబందించిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు ఉంటూ ఎన్నికల నియమావలిని పటిష్టంగా అమలు పరచడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.ఓట్ల కోసం నాయకులు స్వలాభం దృష్ట్యా ఇలా మద్యాన్ని ప్రజలకు పంచితే వారి ఆరోగ్యంపై పడే ప్రభావనష్టం ఎంత అనేది కూడా ప్రజలు గుర్తించక పోవడం దురదృష్టం. ఏది ఏమైనా ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రానికి ముగుస్తున్న దృష్ట్యా సంబందించిన మద్యం నియంత్రణ యంత్రాంగం పటిష్టసమన్వయంతో పనిచేసి గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యాన్ని కట్టడి చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# గుమ్మడికాయ జ్యూస్ ప్రయోజనాలు

# ఆరోగ్యానికి అద్భుతమైన సహాయం



వైరా నేటి శుభోదయ: గుమ్మడికాయ పంప్కిన్ ఒక సూపర్ ఫుడ్. దాని జ్యూస్‌ను పరగడుపున తీసుకుంటే శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లతో నిండిపోయిన ఈ జ్యూస్ ఆరోగ్యం కోసం అద్భుతంగా పనిచేస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది గుమ్మడికాయలో ఉన్న ఫైబర్ జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి.బ్లడ్ షుగర్‌నునియంత్రి స్తుంది డయాబెటిస్ ఉన్నవారికి గుమ్మడికాయ జ్యూస్ చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉన్న సహజ రసాయనాలు గ్లూకోజ్‌ను సమతుల్యం చేస్తాయి.కాలేయాన్ని శుభ్రపరుస్తుందిలివర్ డెతోక్సిఫికేషన్ లో గుమ్మడికాయ జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది. కాలేయంపై పడే ఒత్తిడి తగ్గి లివర్ పనితీరుమెరుగవుతుంది.హృదయ ఆరోగ్యానికి మంచిది పొటాషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు హృదయాన్ని రక్షిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గి హార్ట్ అటాక్ రిస్క్ తగ్గుతుందకిడ్నీ హెల్త్కి రుగుపరుస్తుంది గుమ్మడికాయ జ్యూస్ సహజ డియర్ టిక్ లాగా పనిచేస్తుంది. కిడ్నీలలోని విషాలు సులభంగా బయటకు వస్తాయి. చర్మానికి మెరుపు ఇస్తుందివిటమిన్ ఏ ఈ అధికంగా ఉండటం వల్ల చర్మం కాంతులీనుతుంది. మొటిమలు, చర్మదురద తగ్గుతాయి.సరైన విధానం: చిన్న ముక్కలుగా కోసిన గుమ్మడికాయను మిక్సీలో వేయండి.కొంచెం నీరు 1 చెంచా తేనె ఐచ్ఛికం కలపండి.బాగా బ్లెండ్చేసి వడకట్టి ఉదయం పరగడుపున తాగండి.వారంలో 4%-%5 రోజులు తాగితే ఫలితాలు స్పష్టంగా కనిపిస్తాయి. జాగ్రత్తలుషుగర్ ఎక్కువగా ఉన్న గుమ్మడికాయను తప్పించండి.అధికంగా తాగితే పొత్తికడుపు సడటం రావచ్చు కిడ్నీ సమస్యలు ఉన్నవారు వైద్య సలహా తీసుకోవాలి.నిజమైనఅనుభవంగుమ్మడికాయ జ్యూస్ తాగడం వల్ల చాలా మందికి అలసట తగ్గి, చర్మం మెరిసి, జీర్ణం బాగైన అనుభవాలు ఉన్నాయి. ముఖ్యంగా దయాబెటిక్ రోగులకు ఇది సహజమైన, సైడ్ ఎఫెక్ట్ లేని సహాయంఈ సహజ జ్యూస్‌ను దినచర్యలో చేర్చుకోండి ఆరోగ్యమే ఆనందానికి నీడ!

# కెసిఆర్ దీక్ష ఫలితమే తెలంగాణ ఏర్పాటు ప్రకటన జరిగిందన్న మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

**ధన్పాల్ సూర్యనారాయణ 100 కోట్లకు పైగా నిధులు తెచ్చామని ప్రకటనను ఖండించారు...**

**కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వచ్చిన 100 కోట్ల నిధులు ధన్పాల్ సుర్యనారాయణ నేను తెచ్చినవే అని ప్రచారం చేసుకోవడం సబబు కాదు...**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ: తెలంగాణ విజయ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాల వేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకరం అయ్యిందంటే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రజల దశాబ్దాల వాంఛ నెరవేరిన సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి,స్వేచ్ఛ వాయువులను పొందిన సందర్భంగా బెలూన్లు గాల్లో వదిలారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసి కెసిఆర్ సాధించిన



తెలంగాణలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ మాట్లాడుతూ 29 నవంబర్ 2009వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడు నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ దీక్షను భగ్నం చేయడానికి అక్రమంగా అరెస్టు చేసినా నిరాహార దీక్షను కొనసాగించి ఈ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ఏర్పాటు ఒక్కటే మార్గమని ఏ ఇతర ప్రత్యామ్నాయాలు అవసరం లేదని చేపట్టిన దీక్షకు రోజురోజుకు క్షీణిస్తున్న కేసీఆర్ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రజల దశాబ్దాల కాల పోరాటానికి తల వంచి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రారంభిస్తున్నామని ప్రకటన చేసిన సందర్భంగా ఈరోజు తెలంగాణ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా బారాస కార్యనిర్వాహ అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుమేరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఇటీవలే మాట్లాడుతూ.. టి యు ఎఫ్ ఐ డి సి నుండి 100 కోట్లు నిధులు తీసుకువచ్చానని ప్రకటించారు.కానీ అవి ఆయన తెచ్చినవి కాదని నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ జి జి కాలేజీ గ్రౌండ్ మీటింగ్ లో నిజామాబాద్ పట్టణ అభివృద్ధి పనులకోసం100 కోట్ల నిధులు ప్రకటించారు.ఆ తరువాత జీవో కాపీ వచ్చిన వెంటనే నిజామాబాద్ పట్టణంలో ఆర్ఆర్ చౌరస్తా నుండి పాత కలెక్టర్ గ్రౌండ్ వరకు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించాం.దాదాపు 90 శాతం పనులకు భూమిపూజలు చేసాము,కాని ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మా హయంలో తెచ్చినటువంటి 100కోట్ల నిధులు తాను తెచ్చానని చెప్పుకోవడం ఏ మాత్రం సమంజసం కాదు.గడిచిన రెండు సంవత్సరాల కాలంలో సుమారు100 కోట్లకు పైగా నిధులను తీసుకొచ్చి నగర అభివృద్ధి చేస్తున్నట్టు చేసిన ప్రకటనలను ఖండించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మా హయాంలో మంజూరు చేసిన 100 కోట్ల నిధులతో నగరంలోని 60 డివిజన్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వాటికి పునాదులు వేసి శిలాఫలకాలు ఏర్పాటు చేశామని అప్పటి నిధుల నుండి చేపడుతున్న పనులకు నేనే తీసుకువచ్చానని ఇప్పటి ఎమ్మెల్యే ప్రచారం చేసుకోవడం సబబు కాదని అన్నారు.మా హయాంలో నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టమని ఇప్పటి ఎమ్మెల్యే నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోయినా మేము చేసిన పనులను కొనసాగించిన సరిపోతుందని,నగరంలో కంటేశ్వర్ నుండి బోర్గం వరకు ఏర్పాటు చేసిన సెంటర్ మీడియాన్ లలోని కనీసం 20% కూడా స్ట్రీట్ లైట్స్ పనిచేయటం లేదని,నాటిన మొక్కలకు నిరు పొసే నాధుడే లేదని,కాలనీలలోని స్ట్రీట్ లైట్స్ పని చేయటం లేదని విమర్శించారు.ప్రజల సందర్శన కోసం ఏర్పాటు చేసిన ట్యాంక్ బండ్(బొడ్డెమ్మ చెరువు)వద్ద ఊడ్చే నాధుడు లేదని,లైట్లు కూడా పనిచేయని పరిస్థితి ఉందని అన్నారు.అభివృద్ధిలో పోటీపడి మా కంటే



ఎక్కువ నిధులు తీసుకొచ్చి నిజామాబాద్ ప్రజలకు సేవ చేసే విధంగా పనిచేయాలని హితవు పలికారు.మా హయాంలో వచ్చిన నిధులను తానే తీసుకువచ్చినట్లు చేసుకుంటున్న ప్రచారాన్ని ఖండించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదాన్న గారి విఠల్ రావ్,ఎమ్మెల్సీ విజి గౌడ్,మాజీ మేయర్ నీతూ కిరణ్ శేఖర్,మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,బారాస నగర అధ్యక్షులు సిర్ప రాజు,సీనియర్ నాయకులు సుజిత్ ఠాకూర్,సత్య ప్రకాష్,విశాలిని రెడ్డి,సుమనా రెడ్డి,నవీద్ ఇక్బాల్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ భవన్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ: కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 79వ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కటిపల్లి నగేష్ రెడ్డి,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.అనంతరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ ఆమె భర్త చనిపోయిన దుఃఖాన్ని కూడా ఆపుకొని దేశంలో పార్టీ కోసం నిలబడిన వ్యక్తి అని,ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కూడా ఏనాడూ అధికారం కోసం చూడలేదు.సోనియాగాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎక్కువ కాలం కొనసాగి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకురాలు అని,సోనియాగాంధీ దేశంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ముందుకు వెళ్లడానికి తోడ్పడుతున్నారని,ఎల్లప్పుడూ పార్టీ కోసం శ్రమించే ఆమె మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని,ఆ దేవుడు ఆమెకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,సోనియా గాంధీ





నాయకత్వంలో ఖచ్చితంగా రాబోయే ప్రోగ్రామింగ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రధానిగా రాహుల్ గాంధీని నిలబెట్టుకుంటామని నగేష్ రెడ్డి అన్నారు.సోనియా గాంధీ చొరవ వల్లనే తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని సోనియా గాంధీకి ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని ఆయన అన్నారు.ప్రస్తుతం దేశంలో మోడీ బీజేపీ ప్రభుత్వం నెహ్రూ కుటుంబంపై అసత్యపు ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని,వాటిని ఎల్లప్పుడూ కాంగ్రెస్ నాయకులు తిప్పికొడుతున్నారనీ అన్నారు. నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది అంటే అది కేవలం సోనియాగాంధీ చొరవ వల్లనే అని,తెలంగాణ ప్రజలు ఆమెకు రుణపడి ఉంటారని,రాజీవ్ గాంధీ మరణాంతరం సోనియా గాంధీ పార్టీకి దేశానికి అండగా నిలబడి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేసిందని ఆయన అన్నారు. యూపీఏ చైర్ పర్సన్ గా ఆమె ప్రవేశపెట్టిన పథకాలు ఆర్టిఐ చట్టం,ఆహార భద్రత చట్టం,విద్య హక్కు చట్టం లాంటివి ఎన్నో దేశ ప్రజలకు ఉపయోగపడు తున్నాయని, ప్రధాని అయ్యే అవకాశం ఉన్నప్పటికీ ఆమె మన్మోహన్ సింగ్ ని ఎన్నుకున్నారని,అధికారం కోసం ఎన్నటికీ ఆలోచించిన వ్యక్తి కాదు అని కేవలం ప్రజా సేవ కొరకు తన జీవితం అంకితం చేసిన మహానుభావురాలు సోనియా గాంధీ అని ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,నూడా చైర్మన్ కేశ వేణు,పిసిసి ప్రధాన



కార్యదర్శి రామ్ భూపాల్,పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి,భక్తవత్సలం,జావీద్ అక్రమ్,రత్నాకర్,రామర్తి గోపి,విపుల్ గౌడ్,వేణు రాజ్,రాజా నరేందర్ గౌడ్,సేవాదళ్ సంతోష్,యాదగిరి, ఈసా,మతం రేవతి,అబ్దుల్ ఎజాజ్,పోల ఉష,చంద్రకళ,లవంగ ప్రమోద్,సకినాల శివ కుమార్, అంతరెడ్డి విజయ్ పాల్ రెడ్డి,విజయ లక్ష్మీ,సుజాత,ఆశబి,మాలిక బేగం,రాజేంద్ర ప్రసాద్,నరేందర్ గౌడ్,విజయరాణి,స్వప్న,మీనా, షకీల్,ముస్తఫా,ఆదే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా

# బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

## ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ : గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడత ఎన్నికలు బోధన్ డివిజన్ పరిదిలో జరగనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పీ.ఎస్.,లిబోధన్ సర్కిల్ కార్యాలయంలో సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలని తెలియజేశారు.ప్రధానంగా బోధన్ డివిజన్ పరిధిలో గల





సమస్యత్మకమైన, అతిసమస్యత్మకమైన టువంటి పోలింగ్ స్టేషను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ప్రతీ పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి, ప్రచారం, గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు.అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదర గొట్టాలని అన్నారు.ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు,మద్యం,మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర,అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారులు(వి పి ఓ)ఆయా గ్రామలపై నిఘా ఉంచి,ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు తెలియజేసారు. ఎన్నికల రోజు సిబ్బంది తెల్లవారుజామునే తమకు కేటాయించి నటువంటి పోలింగ్ బూతు యందు సక్రమమైన విధులు నిర్వహించాలని,ఎన్నికల తర్వాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం మొత్తము పూర్తి అయ్యేవరకు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని,ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని విధినిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్న అట్టి సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా బోధన్ ఏ.సి.పి శ్రీనివాస్,బోధన్ రూరల్ సీ.ఐ విజయబాబు,బోధన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ,నిజామాబాద్ నార్త్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్,రుద్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ,బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి,ఎడపల్లి ఎస్సై రమ,రెంజల్ ఎస్సై చంద్రమోహన్, కోటగిరి ఎస్సై సునిల్,వర్ని ఎస్సై ఎస్.రాజు,రుద్రూర్ ఎస్సై సాయన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని కలిసిన అమర్నాథరెడ్డి



పులిచెర్ల, డిసెంబర్ 9,(నేటి శుభోదయ) : తిరుపతిలో మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని చిత్తూరు జిల్లా వైస్సార్సీపీ ఐటీ విభాగం కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు తోడు నీడగా ఉంటుందని, ఎవ్వరూ కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదని అన్నారు.

## 9 లక్షల 70 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ: నగరంలోని గుపాన్ పల్లి బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి క్యాంపు కార్యాలయంలో మోపాల్ మండలం నర్సింగిపల్లి గ్రామ బాధితుడు బర్దిపూరం వీరేందర్ కు తలా భాగంలో బ్లడ్ క్లాట్ అవ్వడంతో వైద్యులు ఆపరేషన్ చెయ్యాలి అన్నారు. పేద జీవితంలో కొట్టు మిట్టడుతున్న వీరేందర్ కు రూరల్ ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతిరెడ్డి 9 లక్షలా 70 వేల రూపాయల ఎల్ఓసిని వారి బందువులకు అందజేశారు.

## ధాన్యం కేటాయింపుకు బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారంటీ, పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్షించిన అదనపు కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని రైస్ మిల్లర్లకు వరి ధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చూపించడం తప్పనిసరి అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రైస్ మిల్లర్ల తో ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారంటీ, పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. రైస్ మిల్లులు అందజేసిన బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. యాసంగి 2024-25 పంటకు సంబంధించి డిసెంబర్ 8 వరకు జిల్లాలో పెండింగ్ ఉన్న 12 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించి 1,07,676 మెట్రిక్ టన్నులు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 95 వేల 100 మెట్రిక్ టన్నులు సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేశారని, పెండింగ్ 12 వేల 576 మెట్రిక్ టన్నులు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం రైస్ మిల్లుల వారీగా పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ, బ్యాంక్ గ్యారంటీపై అదనపు కలెక్టర్ సమీక్షించి, వెంటనే బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని, పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## బాసర ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో మాసోత్సవం వైభవం

### ఆరుద్ర నక్షత్ర ప్రత్యేక పూజలు హెూమాలు, నృత్యకళార్చనతో భక్తులకు ఆధ్యాత్మికానుభూతి



నేరెడ్‌మెట్, డిసెంబర్ 9:(**నేటి శుభోదయ**): బాసర శ్రీ మహా సరస్వతి దేవాలయం పక్కన శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి స్థాపించిన సిద్ధాశ్రమయకోటి పార్థివ లింగస్థూపంతో ప్రసిద్ధిగాంచిన ద్వాదశ జ్యోతిర్లింగ మందిరయలో శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో మాసోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆరుద్ర నక్షత్ర సందర్భాన ప్రత్యేక పూజలు, హెూమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక పరవశాన్ని పంచాయి. ఉత్సవాలు కలశస్థాపన, విఘ్నేశ్వర పూజలతో ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీ మహా గణపతి, వల్లి-దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ మేధా దక్షిణామూర్తులకు మహా రుద్రాభిషేకం వైదిక ఘనతతో జరిగింది. భస్మార్చన, గణపతి హెూమం, నవగ్రహ హెూమం, సరస్వతి హెూమం, రుద్రహెూమం, మేధా దక్షిణామూర్తి హెూమాలు సాగగా, గోపూజ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదిశ్రీ కూచిపూడి అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి శ్రీవల్లి పారంకుశం, మీనాక్షి ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి వ్యవస్థాపక అధ్యక్షులు జి.వి. మోహనరావు శిష్యులు అందించిన నృత్యకళార్చన భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది. నాట్యగురువులకు ఉత్తమ సాంస్కృతిక నాట్యసేవా పురస్కారాలు, కళాకారులకు ప్రశంసా పత్రాలు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ-సంధ్య దంపతులు ప్రదానం చేశారు. జిడిగె రాజేశం-విమల దంపతులు నిర్వహించిన అన్నదానం కార్యక్రమం భక్తులకు ప్రీతికరంగా నిలిచింది. గాదె ప్రవీణ్-శ్రీదేవి, నూకల గణేష్-అన్నపూర్ణ, పల్లికొండ రాజేందర్-తుకారాం గందేవార్, శక్కరి గోవర్ధన్-పద్మ తదితర ప్రముఖ వైశ్యులు ఉత్సవాలకు హాజరై దేవాలయ సేవలో భాగస్వాములయ్యారు. ఉత్సవాల నడుమ ఆశ్రమ ప్రాంగణం భక్తుల రద్దీతో సందడిగా మారింది.



## నేరెడ్మెట్ చౌరస్తాలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




నేరెడ్ మేట్, డిసెంబర్ 9: (**నేటి శుభోదయ**): కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని నేరెడ్మెట్ చౌరస్తాలో 136వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటూ నేతలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీ సేవలు, నాయకత్వాన్ని స్మరిస్తూ నేతలు పార్టీలో ఐక్యత, బలపరచుకునే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమ ప్రాంగణం కాంగ్రెస్ కార్యకర్తల హర్షధ్వానాలతో సందడిగా మారింది. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు ఎస్.ఆర్. ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, సీనియర్ నేతలు పి. చంద్రశేఖర్, కుట్టి శ్రీను, రాఘవన్, యాది ప్రవీణ్, జాన్సన్, చెన్నారెడ్డి, రాజు, ప్రభ, మోహన్, శంకర్‌రావు, కృష్ణ, అజయ్, డానియల్, రాజేష్, మల్లిక, విజయలక్ష్మి, మైతిలి, యాప్రాల్ సుధా, కోటేశ్వరి, సుధా నాయుడు, సుధా తదితరులు పాల్గొన్నారు. సోనియా గాంధీ సేవలు, నాయకత్వాన్ని స్మరిస్తూ నేతలు పార్టీలో ఐక్యత, బలపరచుకునే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమ ప్రాంగణం కాంగ్రెస్ కార్యకర్తల హర్షధ్వానాలతో సందడిగా మారింది.



## పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలి

### ప్రతి పోలింగ్ కేంద్రానికి సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లు బాధ్యత వహించాలి

### చింతకాని, బోనకల్ మండలాల ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు



చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డిసెంబర్ 11న మొదటి విడతలో నిర్వహించే గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా చింతకాని, బోనకల్ మండలాలలో జిల్లా కలెక్టర్ మంగళవారం పర్యటించి, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేశారు. చింతకాని లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున



ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునే విధంగా వాహనాల ఏర్పాటుకు రూట్ ఆఫీసర్లు భాధ్యత వహించాలని తెలియజేస్తూ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం నాగులవంచ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు



చేసిన సర్పంచ్, వార్డు మెంబర్ ల పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఓటర్లకు కల్పించే మౌళిక సదుపాయాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్, సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం, తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన సదుపాయాలు భోజనం, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల



వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందు రోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా రూట్ ఆఫీసర్లు చూడాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఓటు చాలా కీలకమైన అంశంగా గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటర్నింగ్ అధికారులు నవీన్ బాబు, కె.విజయభాస్కరరెడ్డి, చింతకాని తహశీల్దార్, బోనకల్ తహశీల్దార్ పద్మ, ఎంపిడిఓలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో కాంగ్రెస్ గూండాగిరీ

### మహిళ అని కూడా చూడకుండా చెప్పుతో కొడతారా?

### ముగ్గురు మంత్రులున్నా జిల్లాలో రౌడీ రాజ్యం

### అధికార మదంతో బిజెపి అభ్యర్థులను బెదిరిస్తే ఖబడ్దార్

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు ఆగ్రహం

### పాలేరులో ప్రజాస్వామ్యానికి పాతర నామినేషన్ వేసిన పాపానికి చెప్పుతో దాడి చేస్తారా ?

### కన్నీటి పర్యంతమైన బాధితురాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణలో ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో మాత్రం గూండాగిరీని ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం నాడు మినర్వా గ్రాండ్ హెూటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో జరుగుతున్న అరాచకాలను, అధికార పార్టీ దౌర్జన్యాలను ఎండగట్టారు. ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలో బిజెపి తరపున సర్పంచ్ గా నామినేషన్ వేసిన ఒక మహిళా అభ్యర్థి తమ్మెర రజిని రెడ్డి పట్ల కాంగ్రెస్ నాయకులు వ్యవహరించిన తీరు అత్యంత హేయమని, సభ్యసమాజం తలదించుకునేలా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, పరిపాలన గాలికి వదిలేసి, ప్రతిపక్షాలను అణగదొక్కడమే పనిగా పెట్టుకున్నారని గౌతమ్ రావు మండిపడ్డారు. ష్లాతర్లపాడు గ్రామంలో బిజెపి బలపరిచిన మహిళా సర్పంచ్ అభ్యర్థిని నామినేషన్ ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ గుండాలు బెదిరింపులకు గురిచేశారని తెలిపారు. నామినేషన్ విత్ డ్రా చేసుకోకపోతే ఊర్లో ఇల్లు ఉండదని, భూములు లాక్కుంటామని బెదిరించడమే కాకుండా, సదరు మహిళ అని కూడా చూడకుండా 'చెప్పుతో కొడతాం' అంటూ బూతులు తిట్టడం కాంగ్రెస్ సంస్కృతికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ఆమె భర్తపై భౌతిక దాడికి పాల్పడినా, పోలీసులు బాధితులకు అండగా నిలబడాల్సింది పోయి, అధికార పార్టీకి తొత్తులుగా మారి బాధితులనే స్టేషన్ నుండి వెళ్ళగొట్టడం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని ప్రజాస్వామ్యం గురించి ఉపన్యాసాలు ఇచ్చే రాహుల్ గాంధీ, తెలంగాణలో తన పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలను ఎందుకు ప్రశ్నించడం లేదని గౌతమ్ రావు నిలదీశారు. దేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, తెలంగాణలో మాత్రం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతూ, కమిషన్ల కక్కుర్తితో పాలన సాగిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని, ఉద్యోగులకు జీతాలు, వృద్ధులకు పెన్షన్లు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేవలం రెండు సంవత్సరాల పాలనలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారని, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో బాధితురాలు తమ్మెర రజిని రెడ్డి మాట్లాడుతూ తన గోడును వెళ్లబోసుకున్నారు. తాను నామినేషన్ వేసిన దగ్గర నుంచి విత్ డ్రా చేసుకోవాలని వేధిస్తున్నారని, చివరి రోజున ఆఫీసు బయట కూర్చున్న తనను, కాంగ్రెస్ కార్యకర్తలు అసభ్య పదజాలంతో దూషించి, తన భర్తను కర్రలతో కొట్టారని కన్నీటి పర్యంతమయ్యారు. తనకు జరిగిన అన్యాయంపై ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. చివరగా గౌతమ్ రావు మాట్లాడుతూ.. బిజెపి కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని, కేంద్రం ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోందని, తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతామని కాంగ్రెస్ నాయకులను, మంత్రులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి , దేవకీ వాసుదేవరావు, తాండ్ర వినోద్ రావు, కె శ్రీధర్ రెడ్డి, నున్నా రవి కుమార్,తొండెపు సైదేశ్వర రావు , నెల్లూరి బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

### - సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు

### జిల్లా కలెక్టర్ తో కలిసి 3వ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో జరిగే మొదటి దశ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఆన్లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశ పంచాయతీ ఎన్నికలు నిర్వహించు 192 గ్రామ పంచాయతీలకు, 1740 వార్డులకు 1582 బృందాలను ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచడం జరిగిందని తెలిపారు. 1899 పోలింగ్ అధికారులు, 2321 ఓపిఓ లను ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మండలాల వారీగా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రం వద్ద ఒక రోజు ముందు నైట్ స్టే చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ర్యాండ మైజేషన్ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, సిపిఓ ఏ. శ్రీనివాస్, డివైఎస్ఓ టి. సునీల్ రెడ్డి, ఈ.డి.ఎం. దుర్గాప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









## కూకట్పల్లిలో సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు



సాధనాల వీరేంద్ర నీటి శుభోదయ డిసెంబర్ 9, 2025.: ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు కూకట్పల్లి నియోజకవర్గంలో మంగళవారం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్ లో టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారి ఆధ్వర్యంలో భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య గొప్పగా జరిగాయి. రమేష్ గారు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు .ఈ సందర్భంగా రమేష్ గారు మాట్లాడుతూ సోనియా గాంధీ గొప్ప మానవతా మూర్తి అని తెలంగాణ ఇవ్వడం వల్ల పార్టీ ప్రయోజనాలకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని తెలిసినా ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి శ్రీమతి సోనియా గాంధీ గారు గొప్ప త్యాగం చేసిందని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తమ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని కెసిఆర్ సోనియా అమ్మను నమ్మించి మోసం చేశారని రమేష్ గారు ధ్వజమెత్తారు.డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో సర్వతో ముఖాభివృద్ధిని సాధిస్తుందన్నారు.గత పాలకుల కారణంగా సంపన్నమైన రాష్ట్రం అప్పుల పాలైన వాటిని తీపిస్తూ ఎన్నికల హామీలను రేవంత్ రెడ్డిగారు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.హైదరాబాద్ ను ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టేందుకు రేవంత్ గారు విశేష కృషి చేస్తున్నారని రమేష్ గారు కితాబునిచ్చారు.విద్య వైద్యరంగంలో పేద ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరేలా రేవంత్ రెడ్డి గారు చర్యలు తీసుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి

### - ఏసీపీ వసుంధర యాదవ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: శాంతియుతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ దెందుకూరు, మధిర రూరల్‌లో ఎన్నికల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దెందుకూరులోని పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేసి భద్రత, ప్రాథమిక సౌకర్యాలను పరిశీలించారు. మధిర టౌన్‌లోని టీవీఎం స్కూల్‌లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి తనిఖీ చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యలు, అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సిరిపురం గ్రామాన్ని సందర్శించి, మెరుగైన పెట్రోలింగ్ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.







## ప్రశ్నించ గలిగే అభ్యర్థిని గెలిపించండి -ఆర్జేసి కృష్ణ




వైరా నేటి శుభోదయ: ప్రజా సమస్యల పై ప్రభుత్వాలను ప్రశ్నించే సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ కోరారు.వైరా మండల పరిధిలోని రెబ్బవరం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఐ (ఎం),జనసేన పార్టీల ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థిని గా పోటీ చేస్తున్న మెండెం రాములమ్మ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన మంగళవారం గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపులకు బి ఆర్ ఎస్ హయాంలోనే న్యాయం జరిగిందన్నారు.ఆ కులస్తులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించడంతో పాటు వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్ లు గా,పార్టీ బాధ్యులుగా నియమించిన కేసీఆర్ వారిని సముచితంగా గౌరవించారన్నారు. అదేవిధంగా కోకాపేట లో స్థలాన్ని కూడా కేటాయించారని తెలిపారు.బి సి లకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ దానిని పూర్తిగా విస్మరించిదని ఆరోపించారు. రాములమ్మ కుమారుడు ఇప్పటికే వార్డు మెంబర్ గా ప్రజాసేవలో వున్నారని,అదే కుటుంబం నుంచి సర్పంచ్ గా పోటీ చేస్తున్న రాములమ్మ ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత సేవ చేస్తారన్నారు. పాలకులను, అధికారులను ప్రశ్నించే తత్వం కలిగిన ఆమెను గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం )వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం,నాయకులు రాంబాబు,బిఆర్ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జునరావు,విశ్వేశ్వర రావు లతో పాటు పలువురు జనసే న నాయకులు పాల్గొన్నారు.




## యస్.బి.ఐ.టి. లో ఘనంగా ప్రారంభమైన

# రెండు రోజుల హ్యాకథాన్




ఖమ్మం, నేటి శుభోదయ ::: రేపటి సమస్యలకు నేడే పరిష్కారం కనుగొనడం హ్యాకథాన్ లక్ష్యం అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన రెండు రోజుల అంతర్గత హ్యాకథాన్ కు ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ఆరంభించారు. హాజరైన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఆలోచనలను కోడ్ రూపంలోకి మార్చడంలో హ్యాకథాన్ ఉపయోగపడుతుందని తెలిపారు. మొదటి సంవత్సరంలోనే విద్యార్థులు ఐడియాథాన్, హ్యాకథాన్ వంటి పోటీలలో చురుకుగా పాల్గొనడం హర్షించదగ్గ విషయమని అభిప్రాయపడ్డారు. కళాశాలలోని ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ సెల్ ద్వారా లాంచ్ ప్యాడ్ 1.0 పేరుతో నిర్వహించిన హ్యాకథాన్లో 35 బృందాలు పాల్గొనగా, విజేతలకు రానున్న రోజులలో నిర్వహించబోయే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశాలను అందిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ విద్యార్థులలోని ఆలోచనలకు పూర్తి రూపాన్ని అందించి, ఆచరణలోకి తీసుకురావడం హ్యాకథాన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులలోని సృజనాత్మకత ఆలోచింపజేసే రీతిగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. విద్యతో పాటు ఆధునిక సాంకేతిక రంగాలలో జరుగుతున్న మార్పులను అలవర్చుకొని ఇటువంటి వినూత్న పోటీల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న నూతన ఆవిష్కరణలను వెలికి తీయగలమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. అటానమస్, న్యాక్ ఏం హోదా తమ భాధ్యతను మరింతగా పెంచాయని, అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయి ఐడియాథాన్ నిర్వహించామని గుర్తు చేసారు. హ్యాకథాన్ రెండవ రోజున విజేతలను ప్రకటించి బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ మురళీ మోహన్, పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, విభాగాధిపతులు డాక్టర్ అమిత్ బింధాజ్, డాక్టర్ చరణ్ సింగ్, డాక్టర్ సుప్రియ, డాక్టర్ స్ఫూర్తి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ పి. రామకృష్ణ, యస్. నాగమణి, డాక్టర్ జి. ప్రభాకర్, టి.పి.ఒ. యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.






## శామీర్‌పేటలో కె.సి.ఆర్. మహోన్నత సేవలకు పాలాభిషేకంతో బి ఆర్ ఎస్ నాయకుల వందనం.....



శామీర్‌పేట, డిసెంబర్ 9:**(నేటి శుభోదయ):** రాష్ట్ర పునర్నిర్మాణ దిక్సూచి, ప్రజాహిత పాలనకు ప్రతీక, తెలంగాణ ఆత్మగౌరవానికి శిల్పి అయిన మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన ప్రజాసేవలను గౌరవించే క్రమంలో దీక్ష విజయ్ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం శామీర్‌పేట మండల కేంద్రములో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సొసైటీ చైర్మన్?, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రాంగణం పార్టీ అంతా నినాదాలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.ఆర్ త్యాగస్ఫూర్తి, దూరదృష్టి, తెలంగాణ సాధనలో ఆయన పోషించిన కీలక భూమికను గుర్తుచేసుకుంటూ నాయకులు ఆయన పునరాగమన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షులు మోహనరెడ్డి, ప్రధాన కార్యదర్శులు సతీశ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, మాజీ సర్పంచి విష్ణువర్ధనరెడ్డి, డైరెక్టర్లు బిక్షపతి, భూమిరెడ్డి, నాయకులు నాగరాజు, గుప్తా, శ్రీనివాసరెడ్డి, బాబు, దత్తుగౌడ్, సత్యనారాయణ, పవన్, నవీన్, చందపాషా, చింటూ, నాగార్జునరెడ్డి, జహంగీర్, నాగరాజు ముదిరాజ్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

9ఎస్ ఎమ్ పి టి 1 శామీర్పేట మండల కేంద్రంలో విజయ దివాస్ కార్యక్రమంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు మధుకర్ రెడ్డి తదితరులు

# “దీన్ దయాళ్ అంత్యోదయ మిషన్” ద్వారా తెలంగాణలో శిక్షణ పొందిన కృషి, బీమా, బ్యాంకు సఖుల వివరాలేంటి..?

### దళిత, ఆదివాసీ మహిళలకు ఎలాంటి లబ్ధి చేకూరుస్తున్నారు? ఈ ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ ల కార్యాచరణ తెలపండి

### లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

### లిఖిత పూర్వక సమాధానమిచ్చిన కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



న్యూఢిల్లీ, ఖమ్మం , నేటి శుభోదయ ::: మహిళల సాధికారత కోసం, ప్రధానంగా దళిత, ఆదివాసీల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం దీన్ దయాళ్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (డీఏవై - ఎన్ఆర్ఎల్ఎం) ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఎంత మంది కృషి సఖీలు, బ్యాంక్, బీమా సఖిలకు శిక్షణ ఇచ్చారో తెలపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ సంస్థ కార్యాచరణ ప్రణాళిక ఏమిటని ప్రశ్నించారు. దీనికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

### తెలంగాణలో 9,778 మంది మహిళలకు శిక్షణ

దేశవ్యాప్తంగా కృషి సఖిలు 1,87,745 మంది ఉన్నారని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. పశు, బ్యాంక్, బీమా సఖిలు, బ్యాంకింగ్ కరస్పాండెంట్ సఖిలు మొత్తంగా 6,27,984 మంది ఉండగా తెలంగాణలో 9,778 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారని పేర్కొన్నారు.

### దళిత, గిరిజన, ఆదివాసీలు ఇలా

దీన్ దయాళ్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (డీఏవై- ఎన్ఆర్ఎల్ఎం) ద్వారా దళిత, గిరిజన, ఆదివాసీ మహిళలు సంఘాలుగా ఏర్పడి ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకెళుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. ఇందులో దళిత మహిళలు దేశవ్యాప్తంగా 21 కోట్ల మంది ఉండగా తెలంగాణ రాష్ట్రంలో 8,24,432 మంది, త్రిష వ్యాప్తంగా ఆదివాసీ మహిళలు సంఘాల్లో సభ్యులుగా 12 కోట్ల మంది ఉన్నారని ఇందులో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి 4,97,303 మంది ఉన్నారని తెలిపారు. స్టార్టప్ విలేజ్ ఎంటర్ ప్రేన్యూర్ షిప్ ప్రోగ్రాం (ఎస్వీఈపీ) ద్వారా 18,959 బ్లాక్ లతో సూక్ష్మ సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు.

### ఎన్ఐఆర్ డీపీఆర్ ప్రణాళికతో ముందుకు

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్ డీపీఆర్) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో గత నవంబర్ వరకు 914 శిక్షణ, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు నిర్వహించినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ప్రత్యేక ప్రణాళికతో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ముందుకెళుతున్నట్లు వివరించారు.

# ప్రతి జిల్లాలో మాక్ అసెంబ్లీకి చర్యలు

## మంత్రి కందుల దుర్గేష్

- బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేద్దామని పిలుపు
- నేటి విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులని, విద్యార్థుల నడవడికను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని సూచన
- ఆటపాటలతో కూడిన విద్యా విధానంతో పాటు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందేలా చర్యలు తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్
- విజయవాడ సిద్ధార్థ కాలేజీలో జరిగిన అమరావతి బాలోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్




విజయవాడ, డిసెంబర్ 9 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) ప్రభుత్వంతో చర్చించి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మాక్ అసెంబ్లీ జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,



సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో జరిగిన “అమరావతి బాలోత్సవం”లో సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన, వక్తృత్వ, నృత్య, నాట్య, డ్రాయింగ్ పోటీలను స్వయంగా పరిశీలించారు. కాంతార, భరతమాత, రాణి రుద్రమదేవి, రైతు వేషంలోని చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉత్సాహపరిచేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా వేలాది మంది విద్యార్థులతో అమరావతి బాలోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా బాలోత్సవ కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం అందించేందుకు వారధిగా పని చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ “మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం”అనే నినాదంతో ఈ ఏడాది అమరావతి బాలోత్సవం.. 8వ పిల్లల పండుగ నిర్వహించడం శుభ పరిణామమన్నారు.

డిసెంబర్ 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ అమరావతి బాలోత్సవం విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. అమరావతి బాలోత్సవం అద్భుత కార్యక్రమమని, ఇందులో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. పిల్లల ఆకాంక్షలకు ఆంక్షలు విధిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారుల్లో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి, విద్యా ప్రగతికి, విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు, నైతికత పెంపొందించేందుకు బాలోత్సవాలు దోహదపడుతాయని తెలిపారు. నిత్యం తరగతి గదిలో సిలబస్, పరీక్షలు, మార్కులు ఇలా ఒత్తిడితో ఉండే విద్యార్థులకు చదువుతో పాటు ఇతర అంశాల్లో వారి ప్రతిభను పరీక్షించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం మంచి నిర్ణయం అని పేర్కొన్నారు. వారి శక్తి సామర్థ్యాలు, ప్రతిభను పరీక్షించే వేదికగా బాలోత్సవ వేడుకలు నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. విజేతలుగా నిలవడం ముఖ్యం కాదు ముందు ప్రయత్నం చేయడం ముఖ్యమని ఈ సందర్భంగా అకడమిక్, కల్చరల్ అంశాల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కేవలం చదువొక్కటే కాదు ఆటపాటల్లో సైతం విద్యార్థులు పాల్గొనాలని, అప్పుడే తమలో నిగూఢంగా దాగున్న శక్తిసామర్థ్యాలు బయటపడతాయన్నారు. పిల్లల అభిరుచులు తెలుసుకొని తదనుగుణంగా ఉపాధ్యాయులు సైతం తమ బోధనా శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. పిల్లల్లోని ఆసక్తిని తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రైవేట్, ప్రభుత్వ విద్యార్థులను ఒకచోట చేర్చి వారి మధ్య ఆట పాటలు నిర్వహించడం, బృంద చర్చలు నిర్వహించడం వల్ల వారిలో స్నేహభావం, ఐకమత్యం, సమానత్వ విలువలు మెరుగుపడుతాయన్నారు. ప్రతి విద్యార్థికి చదువులతో పాటు కళలు, క్రీడలు, ఇతర అంశాల్లో ప్రావీణ్యం ఉంటుందని, తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దకుండా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల్లో పట్టుదల, తపన ఉంటే వంద శాతం విజయం సాధించవచ్చని విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని, విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే పరిపూర్ణమైన విద్యార్థిగా ఎదుగుతారని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నడవడికను, వ్యవహార శైలిని, ఆలోచన ధోరణిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం బయట పడుతుందని తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే అందరి లక్ష్యం కావాలన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడదామని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా, విలువలతో కూడిన విద్యే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఈ క్రమంలో విద్యాశాఖ వినూత్న ఆలోచనలు, విప్లవాత్మక మార్పులతో ముందుకు వెళ్తోందని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అద్భుత ఆలోచనల నుండి పుట్టిన మాక్ అసెంబ్లీ ఎలా జరిగిందో అందరూ చూశారని, విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియలు, శాసనసభ పనితీరుపై ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించడం, రాజ్యాంగ విలువలు, ప్రభుత్వ కార్యకలాపాలపై అవగాహన పెంచడం, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీ నిర్వహించి విజయం సాధించడం గొప్ప విషయమన్నారు. మూడంచెల నాణ్యత తనిఖీతో విద్యార్థినీ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో కిట్లను పంపిణీ చేసిందన్నారు. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం క్రింద ఏటా రూ.15000 ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ పేరుతో సత్కరిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు సరైన దిశానిర్దేశం చేస్తుండటం గొప్ప పరిణామమన్నారు. తద్వారా విద్యార్థుల బలాలు, బలహీనతలు తెలుస్తాయని, . దాని వల్ల వారిని మంచి మార్గంలో నడిపించేందుకు వీలవుతుందన్నారు.. అంతేకాదు బడి పరిస్థితులు, సమస్యలు అర్థమవుతాయని, వాటిని ఆధునికీకరించేందుకు అవకాశం దొరుకుతుందన్నారు.. చాగంటి కోటేశ్వరావు లాంటి మహానుభావుడితో నైతిక విలువలపై పాఠ్యాంశాలు నేర్పిస్తుండటం గర్వించే అంశమన్నారు.. అంతేకాదు మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 పోస్టులను భర్తీ చేశాం. గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.అదే విధంగా విద్యాశాఖకు వన్నె తెచ్చే విధంగా బాలోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం మంచి నిర్ణయమని, ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం అందే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ అన్నారు. దేశంలోనే విద్యా రంగాన్ని నెంబర్ వన్ గా చేయాలన్న సత్సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని తెలిపారు. ఏ రంగంలోనైనా నాయకత్వ లక్షణాలు అంది పుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులే ఈ దేశ భవిష్యత్తుకు పునాది అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అంతరి దుర్గేష్ అన్నారు. తరగతి గదిలోనే అది నిర్మితమవుతుందని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, విజన్ తో ముందుకు వెళ్తేనే అద్భుతాలు సృష్టించగలమని, ఈ క్రమంలో విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆటపాటలతో, ప్రయోగాలతో కూడిన విద్యా విధానం మంచిదని ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత బయట పడుతుందన్నారు.

# మంచాల మండల టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటప్ప ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులుగాఎండి అజ్మత్ ఖాన్. తుల్జారాం.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 9: మంచాల మండల టీ.ఎస్. యుటి.ఎఫ్. నూతన కమిటీని జిల్లా కార్యదర్శి వెంకటప్ప గారి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది . మంచాల మండల అధ్యక్షులుగా డాక్టర్ ఎం.డి. అజ్మత్ ఖాన్ ప్రధాన కార్యదర్శిగా తుల్జారాం ని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా మండల యాదయ్య, శ్యామల, కోశాధికారిగా ప్రభు, కార్యదర్శులుగా మజరుల్లా ఖాన్, విమల,అమృతమయి, ఐలయ్య, శివరాజు, చంద్రశేఖర్, అడిట్ కమిటీ కన్వీనర్ గా మోహన్ గౌడ్ జిల్లా కౌన్సిలర్లుగా మోతి లాల్, వెంకట్ నర్సయ్య ను ఎన్ను కున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్ మరియు జిల్లా కార్యదర్శి వై. రామకృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచాల మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుడాక్టర్ అజ్మత్ ఖాన్ తుల్జారాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు

## హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీగా ఎస్.గైబువల్లి నియామకం



### తెలుగు వారికి దక్కిన అరుదైన గౌరవం గెజిట్ విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

యాడికి డిసెంబర్ 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : కేంద్ర ప్రభుత్వంలో అమిత్ షా నిర్వహించే కేంద్ర సహకార మంత్రిత్వ శాఖకు హిందీ సలహాదారుడిగా హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మరియు హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి నియామకం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మాట్లాడుతూ తన 18 సంవత్సరాల వయస్సు నుండి హిందీ భాషా ప్రచారంలో విశేష కృషి చేయడం, హిందీ భాషాభివృద్ధికు సంబంధించి తెలుగు రాష్ట్రాలలో అనేక కార్యక్రమములు నిర్వహించడం, హిందీ భాషా సమస్యల మీద ఎప్పటికప్పుడు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ మంత్రులు మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కార దిశగా పనిచేయడం జరిగినదని. తనకు హిందీ భాషపై ఉన్న నిబద్ధతను, ప్రేమను గుర్తించి కేంద్ర సహకార మంత్రిత్వశాఖకు సలహాదారుడిగా నియమించినందుకు కేంద్ర హెరీంశాఖా మంత్రి మరియు సహకార మంత్రి అయిన అమిత్ షా గారికి, కేంద్ర ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖలో హిందీ భాషాభివృద్ధికు మరింత బలంగా ఉత్సాహంగా పనిచేస్తానని, కేంద్ర సహకారమంత్రిత్వ శాఖ హిందీ సలహాకార సమితిలో అధ్యక్షుడిగా కేంద్ర హెరీంశాఖా మంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షా, సభ్యులుగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సహాయ మంత్రులైన క్రిష్ణ పాల్ గుర్జర్ మరియు మురళీధర్ మోహల్ ముగ్గురు రాజ్యసభ సభ్యులు, ముగ్గురు లోక్సభ సభ్యులు, కేంద్ర సహకార మంత్రిత్వశాఖ, రాజ్ భాష విభాగం నామినేట్ చేసిన వారు ముగ్గురు, కేంద్ర సహగార మంత్రిత్వశాఖ సెక్రటరీ, అడిషనల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలు సభ్యులుగా వుంటారని తెలిపారు. ఈ సందర్భంగా హిందీ ప్రముఖులు, హిందీ భాషాభిమానులు ఎస్.గైబువల్లినకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎస్. గైబువల్లి నియామకం తెలుగు వారికి దక్కిన అరుదైన గౌరవమని అభివర్ణించారు...

## తొలి విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లాలో తొలి విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 320 పోలింగ్ స్థానాలలోని 1510 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.సుమారుగా 1700 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.1510 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-723, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-157,అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-24,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-16, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు-590 లను గుర్తించినట్లు తెలిపారు.ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు,సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎం.బి. సి చైర్మన్ జెరిపేట్ జైపాల్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ లో ఎల్లమ్మ, పోచమ్మ ఆలయం లో మంగళ వారం రోజు నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవమునకు హాజరై పూజా కార్యక్రమాల్లో పాలుపంచుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కవి రాజ్, సూర్య రాథోడ్ జర్నలిస్ట్ బండి రామకృష్ణ గౌడ్ లను స్టాలిన్ నగర్ కాలనీవాసులు మైదంశెట్టి రమేష్, హనుమంత రావు, శంకర్ గౌడ్ లు వారిని శాలువాలతో సత్కరించి సన్మానించించారు. కన్నుల పండుగల జరిగిన అమ్మ వారి కళ్యాణ మహోత్సవం లో భక్తులు, వివిధ పార్టీలకి చెందిన నాయకులు, ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ పెన్షనర్లు



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సమస్యల సుడిగుండంలో చిక్కి మనోవేదనతో పలువురు తనువు చాలిస్తున్నారని, పెన్షనర్లు తనువు చాలిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమని ఎస్జీపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ప్రధానకార్యదర్శి రాయలరవికుమార్ విమర్శించారు. మంగళవారం నాడు స్థానిక కృషిభవన్ లో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు



పరిశపుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్ల ఉద్యోగ విరమణ బకాయిల విడుదల కై పెన్షనర్ల జేఏసి పిలుపు మేరకు ఈనెల 24 న జిల్లా కేంద్రంలో నిరాహార దీక్షలు చేయనున్నామని చెప్పారు. హెల్త్ కార్డులు లేక పెన్షనర్లు అవస్థలు పడుతున్నారని, హెల్త్ కార్డులు ఇస్తామని రెండుసంవత్సరాలుగా తాత్సారం చేయటం పెన్షనర్ల పట్ల ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని, ఇప్పటికైనా పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని పరిశపుల్లయ్య, రవికుమార్ కోరారు. సమావేశం లో ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఊడుగువెంకటేశ్వర్లు,జిల్లా బాధ్యులు ప్రసాదరావు, నాగప్రసాద్, కృష్ణా రావు, సుధాకర్,మధుకర్ రెడ్డి, వీరభద్ర రావు,మహ్మద్ హుస్సేన్, శ్రీనివాసరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయం

### అధికారం మాదే, అడ్డుకునే దమ్ము ఎవరికీ లేదు

### బూత్ స్థాయి నుండే అసలైన యుద్ధం మొదలైంది

### 'సశక్త మండల్ - సక్రియ బూత్' నినాదంతో బిజెపి సమరభేరి

### మంత్రుల గుండాయిజం, భూకబ్జాలపై ఇక సహించేది లేదు

### ప్రజా సమస్యలే అస్త్రాలుగా ప్రతినెలా ఉద్యమమే

### బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీ



ఖమ్మం, నేటి శుభోదయ : తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది నూటికి నూరు శాతం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని, ఈ చారిత్రక మార్పును ఎవరూ అడ్డుకోలేరని బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీ అన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం మినర్వా గ్రాండ్ లో బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని, బూత్ స్థాయి నుండే పార్టీకి ఒక పటిష్టమైన సైన్యాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న కుటుంబ పాలన, అవినీతి రాజకీయాలపై దృష్టి పెట్టాలని అన్నారు.గత పదేళ్లుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుందని, ఆ అవినీతి సొమ్ముతోనే ఆ కుటుంబం బతికిందని విమర్శించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే నడుస్తూ అవినీతికి కొత్త నిర్వచనం చెబుతోందని చెప్పారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని, ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, నాగాలాండ్, మిజోరాం నుండి మొదలుకొని గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వరకు కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోయిందని గుర్తుచేశారు. కేవలం మూడు రాష్ట్రాల్లో తప్ప దేశంలో ఎక్కడా వారికి ఉనికి లేదని, తెలంగాణలో కూడా ఆ పార్టీకి అదే గతి పడుతుందని జోస్యం చెప్పారు. ఆ రెండు పార్టీలు కేవలం తమ కుటుంబాల ఆస్తులను పెంచుకోవడానికే పనిచేస్తాయని, కానీ భారతీయ జనతా పార్టీ మాత్రం దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే కార్యకర్తల పార్టీ అని, మనది క్యాడర్ బేస్డ్ పార్టీ అని వ్యత్యాసాన్ని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో అధికార పార్టీ మంత్రుల అహంకారం తారస్థాయికి చేరిందని నెల్లూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో భూకబ్జాలు, సెటిల్మెంట్లు, గుండాయిజం విచ్చలవిడిగా పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. ముఖ్యంగా ఒక మహిళ పట్ల, మన ఆడబిడ్డ పట్ల ఒక మంత్రి వ్యవహరించిన తీరు అత్యంత హేయమని, ఇటువంటి చర్యలను బిజెపి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మౌనంగా ఉండవద్దని, బాధితులకు అండగా నిలవాలని కార్యకర్తలకు సూచించారు. "ప్రభుత్వం ఉంటే పథకాలు.. లేదంటే ఉద్యమాలు" అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. రోడ్డు బాలేకపోనా, మౌలిక వసతులు లేకపోయినా, మరే సమస్య వచ్చినా స్థానిక నాయకత్వం తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ప్రతి నెలా చివరి వారంలో ప్రజా సమస్యలపై ఏదో ఒక ఆందోళన కార్యక్రమం, ధర్నా నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఇక పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి "సశక్త మండల్" అనే లక్ష్యంతో ఐదు సూత్రాలను అమలు చేయాలని ఆయన సూచించారు. మొదటిది మండలంలో పార్టీ నిర్మాణాన్ని వంద శాతం పూర్తి చేయడం, రెండవది కార్యకర్తలకు పనుల విభజన చేసి క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం, మూడవది మండల స్థాయిలో పార్టీకి ఒక కార్యాలయ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం, నాలుగవది ఎన్నికల విజయానికి బూత్ ల వారీగా వ్యూహాన్ని రచించడం, ఐదవది ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేయడం. ఈ ఐదు అంశాలపై దృష్టి సారిస్తే పార్టీని అజేయ శక్తిగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ గౌతమ్ రావు మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించాలంటే "బూత్ జీతో - ఎలక్షన్ జీతో" (బూత్ గెలుపు - ఎన్నికల గెలుపు) అనే సూత్రాన్ని పాటించాలని నొక్కి చెప్పారు. దీనికోసం బూత్ లను ఓట్ల శాతం ఆధారంగా, కమిటీల ఆధారంగా ఏ, బి, సి, డి గ్రేడ్ లుగా విభజించుకోవాలని సూచించారు. గత మూడు ఎన్నికల్లో మనం వరుసగా గెలిచిన బూత్ లను 'ఏ' గ్రేడ్ గా, ఒక్కసారి కూడా గెలవని బూత్ లను 'డి' గ్రేడ్ గా గుర్తించి, బలహీనంగా ఉన్న చోట ఎక్కువ దృష్టి సారించాలన్నారు. కొత్త ఓటర్లను చేర్పించడం, ఇతర పార్టీల నుండి వచ్చే వారిని కలుపుకుపోవడం, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని కమిటీలు వేయడం చాలా ముఖ్యమని తెలిపారు.

### ఐకమత్యమే మహాబలం - బాధ్యత మనందరిది

చివరగా, కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ ఆయన ఉద్వేగభరితంగా మాట్లాడారు. మనలో మనం గొడవలు పడకుండా, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోకుండా, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని హితవు పలికారు. వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలవడమే లక్ష్యంగా, ఖమ్మం జిల్లాలో బిజెపి జెండాను రెపరెపలాడించే దిశగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి , దేవకీ వాసుదేవరావు, సన్నీ ఉదయ ప్రతాప్, నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్,దొంగల సత్యనారాయణ, నెల్లూరి బెనర్జీ,తాంద్ర వినోద్ రావు, కె శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, నున్నా రవి కుమార్, వీరెల్లి రాజేష్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ నియోజకవర్గంలో నేటితో ముగిసిన కోటి సంతకాల సేకరణ

### జిల్లా పార్టీ కార్యాలయానికి సంతకాల సేకరణ ప్రతులను అందజేయనున్న మాజీ మంత్రి కొడాలి నాని



గుడివాడ, డిసెంబర్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం నేటితో ముగింపు దశకు చేరుకుందని వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు. గుడివాడ రాజేంద్రనగర్ లోని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడారు. ఈనెల 10వ తేదీన లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్ లో జరగనున్న కోటి సంతకాల సేకరణ ప్రతులను జిల్లా పార్టీకి అందజేసే కార్యక్రమంలో మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు రావు(నాని) పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ అధ్యక్షులు గొర్ల శీను, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్, నందివాడ మండలం ఎంపీపీ పేయ్యల ఆదాము, జడ్పిటిసి గోళ్ళ రామకృష్ణ, కందుల నాగరాజు, చింతాడి నాగూర్, గంటా శీను తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామ స్వరాజ్యం వస్తుంది

### గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న -మల్లి బాబు యాదవ్





కామేపల్లి, నేటి శుభోదయ ::: కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం నాడు గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార పర్వం ప్రారంభమైంది. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాం రెడ్డి గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ధరావత్ అనురాధను గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, మద్దినేని రమేష్ బాబు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ 12వ వార్డు ధరావత్ లాలు, 7వ వార్డు మేకల మల్లికార్జునరావు, 9వ వార్డు ధనియాకుల బేబీ, ఎనిమిదవ వార్డు ధనియాకుల మాధవరావు కు మద్దతుగా



ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, గ్రామాలలో ఉచిత కరెంటు సదుపాయం, రైతుబంధు లాంటి పథకాలను ప్రభుత్వం ఎంత నష్టాలలో ఉన్నప్పటికీ పేద ప్రజలకు పథకాలను అమలు చేస్తున్నారు. మనం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుందని, గతంలో కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పుడు మాత్రమే గ్రామంలో అభివృద్ధి జరిగిందని,కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు నుంచి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ శీలం పుల్లయ్య, పాటిబండ ప్రసాదు, షేక్ రబ్బానీ పాషా,దొడ్ల వేణు



భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, ఉప్పుగండ్ల వీరభద్రం జన్నారపు లింగయ్య, అంబడిపూడి అప్పయ్య ధరావత్ సేవలాల్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ధరావత్ హరిచంద్ర, బత్తుల ఉపేందర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు తోటకూరి భద్రయ్య, కొమినేని శ్రీను ధరావత్ రవి, నరేష్ సొట్టు, చల్ల హరి చల్ల మల్లయ్య, బానోత్ రామచంద్ర, ధరావత్ విన్ని బాబు, దూగుంట్ల వీరన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం, కుటుంబ సంక్షేమంపై పార్లమెంటరీ స్థాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి






న్యూడిల్లీ, నంద్యాల, నేటి శుభోదయ ::: న్యూ ఢిల్లీలోనీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హెల్త్ అండ్ పార్లమెంట్ హౌస్ అనెక్స్ ఎక్స్ టెన్షన్ భవనంలో మంగళవారం మధ్యాహ్నం ఆరోగ్యం, కుటుంబ సంక్షేంపై పార్లమెంటరీ స్థాండింగ్ కమిటీ సమావేశంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఆరోగ్య పరిశోధనశాఖ యొక్క 2025-25 డెట్మాండ్స్ ఫర్ గ్రాంట్స్ (డిమాండ్ నం. 47) 164 నివేదికలో ఉన్న సిఫార్సులు, పరిశీలనలపై గవర్నర్లు తీసుకున్న చర్యలపై నివేదిక, 170 కేరిట్ సిఫార్సులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ యొక్క 163 డిమాండ్ల గ్రాంట్స్ నివేదిక 2025-26 (డిమాండ్ నం. 46)లో ఉన్న పరిశీలన చేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమంపై శాఖ సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, సభ్యులు పాల్గొన్నారనీ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ యొక్క ఆరోగ్య పరిశోధన విభాగం యొక్క 2025-26 డిమాండ్ల కోసం గ్రాంట్ల 164వ నివేదిక (డిమాండ్ నం. 47)లో ఉన్న సిఫార్సులు, పరిశీలనలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై 169వ నివేదిక, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ యొక్క 2025-26 డిమాండ్ల కోసం గ్రాంట్ల 163వ నివేదిక (డిమాండ్ నం. 46)లో ఉన్న సిఫార్సులు, పరిశీలనలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై 170వ నివేదికపై చర్చించడం జరిగిందన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఇంటినిర్మాణ సామాగ్రి వితరణ




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు మండలం లోని పేగ పంచాయతీ లోని వంక గూడెం గ్రామానికి చెందిన కరక ముత్తమ్మ అనే ఆదివాసి మహిళ ఇల్లు గత ఆదివారం అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది.కూలి నాలి చేసుకొంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ముత్తమ్మ భర్త కూడా కాలం చేయటం తో ముగ్గురు పిల్లలను తన కష్టం తో పోషించు కొంటు వచ్చింది. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపద్యం లో అగ్ని ప్రమాద ఘటన జరిగింది.ఆమె పరిస్థితిని గ్రామస్తులు స్థానిక తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జే.కే. సి చైర్మన్ జమాలా?న్ దృష్టికి తీసుకు రాగా ఆయన స్పందించి ముత్తమ్మ ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు,ఇనుప పైపులను 10 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో పి. సాల్మన్ రాజు.రియాజ్, పేగ గ్రామస్తులు కరక ముత్తయ్య,కరక భద్రయ్య పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా తెలంగాణ విజయ్ దివస్



మంథని, డిసెంబర్-09 నేటి శుభోదయ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9న 'విజయ్ దివాస్ గా ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా మంగళవారం మంథని పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్, పాత పెట్రోల్ బంక్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలమాలలు వేసి వేడుకలను నిర్వహించారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని అన్నారు. నవంబర్ 29న దీక్షా దివస్ ను విజయవంతం చేసినట్లే, కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. డిసెంబర్ 09న 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## 21న జరిగే అమరవీరుల సభను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ):: ఏజెన్సీ ప్రాంతంలో 1980 తర్వాత దోపిడి గురవుతున్న గిరిజనులను చైతన్యవంతం చేస్తూ, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ, ఆదివాసి సమాజాన్ని కదిలిస్తూ, అటు చట్ట సభల్లో కూడా గిరిజనుల గొంతును వినిపిస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి పాటుపడిన అమరవీరులను స్మరించుకునెందుకు ఈనెల 21న చింతూరు కేంద్రంలో సిపిఎం అమరవీరుల సభను నిర్వహించడం జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొక్కెన కిరణ్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు చింతూరులో ముర్రం రంగమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1980 కాలంలో గిరిజనులను వెట్టి చాకిరీ చేయించుకుంటూ, ఫారెస్ట్ అధికారులు కాంట్రాక్టర్లు గిరిజనుల శ్రమను దోచుకుంటూ గిరిజనులను అడవిలోకి పోకుండా మేకలు ఆవులు మేపుతున్న సందర్భంలో కేసులు పెడుతూ, బిపిఎల్ లాంటి సంస్థలు ఆదివాసులను దోపిడీ చేస్తున్న క్రమంలో ఎర్రజెండా చేతబట్టి గిరిజనుల ఐక్యం చేసి, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసి నేలకొరిగిన వీరులు అనేకమంది ఉన్నారని, వారిని స్మరించుకునేందుకు ఈనెల 21న అమరవీరుల సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సభను అందరూ జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సీసం సురేష్, చింతా రాంబాబు, మొట్టమ్ రాజయ్య, లక్ష్మణ్, సుబ్బారావు,బీవీ రమణ, మల్లేశ్,మడకం చిన్నయ, పట్రా రమేష్, సోడి దుర్గరావు, చిన్నక్క,పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తీర్చే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేయాలి: రామ సహాయం నరేశ్ రెడ్డి

తిప్పారెడ్డిగూడెం గ్రామం లో జోరుగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



తిరుమలాయపాలెం డిసెంబర్ 9 (నేటి శుభోదయ): పదేళ్ల పాటు పాలన సాగించిన బీఆర్ఎస్ ప్రజా సంక్షేమం మరిచిందని, ప్రజల ఆశీర్వాదంతో రెండేళ్ల క్రితం అధికారం చెప్పటిన ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల



సమస్యలు తీర్చుతూ..అండగా వుంటుందని బీరోలు సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామసహయం నరేశ్ రెడ్డి అన్నారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా..మంగళవారం మండంలోని తిప్పారెడ్డి గూడెంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంభం ఉపేందర్ విజయాన్ని కాంక్షిస్తూ..గ్రామ ప్రజలతో ఆయన జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజాలందరితో మమేకమై జోరుగా ప్రచారం నిర్వహించారు. అధికారం కోసం అనేక హామీలు ఇచ్చిన కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని మరిచారని విమర్శించారు. స్థానిక ఎన్నికల రూపంలో గ్రామాల్లో నాయకుల ద్వారా మళ్లీ ఇప్పుడు అధికారం కోసం ప్రజల వద్దకు వస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అన్ని పరిస్థితులను గమనించి, ప్రజా సంక్షేమం కోరే ఇందిరమ్మ ప్రభుత్వం అయిన కాంగ్రెస్ పార్టీ




సర్పంచ్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. "ఉంగరం "గుర్తుపై మీయొక్క అమూల్యమైన ఓటు వేసి కుంభం ఉపేందర్ ని గెలిపించండి.

## కావేటిగారిపల్లెలో ఉచిత పశువైద్య శిబిరం



పులిచెర్ల, డిసెంబర్ 9,(నేటి శుభోదయ) :పులిచర్ల మండలం కావేటిగారిపల్లెలో మంగళవారం రాష్ట్రీయ గోకుల మిషన్ పథకం లో భాగంగా జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు గర్భకోశ వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు . పశువులకు గ్రోమోర్ల నివారణ మందులు, దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసి మందులు అందజేశారు. పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసులు నాయుడు, పశువైద్యాధికారులు తబ్రీస్ భాష, శ్రీహరి , చందన ప్రియ,బాబు, టిడిపి నాయకులు అరుణాచలం నాయుడు, చంగల్రాయులు నాయుడు, ధనుంజయ నాయుడు, శివయ్య,గ్రామ ప్రజలు, పాడి రైతులు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వారు ఈ విధమైన శిబిరాలు మరిన్ని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. శిబిరం గ్రామ ప్రజల మధ్య సంతోషకరమైన అనుభూతిని కలిగించింది.

## కాయకల్పపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ: జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని ఎన్ హెచ్ ఎం కాయకల్ప కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత సంవత్సరం 2025 - 2026 కు గాను మంగళవారం జిల్లాస్థాయి కాయకల్ప్ ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాంను నిజామాబాద్ డివిజన్ లోని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్(ఎం.ఎల్.హెచ్.పి) సిబ్బందికి జిల్లా వైద్యా ఆరోగ్య శాఖధికారి డా.బి.రాజశ్రీ యొక్క అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.కాయకల్ప ప్రోగ్రాం లో భాగంగా ఆసుపత్రి పరిశు



భ్రత,ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ కంట్రోల్,వేస్ట్ మేనేజ్మెంట్,హైజిన్ ప్రమోషన్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ యొక్క రోల్స్ రెస్పాన్సిబిలిటీ,వారు చేయవలసిన పనుల గురించి సంపూర్తిగా రివ్యూ నిర్వహించడం జరిగింది.ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ రాజు మాట్లాడుతూ జన ఆరోగ్య సమితి సమావేశం గురించి చెప్పడం జరిగింది.డా.దేవి నాగేశ్వరి డిటిసిఓ-డిఎల్ఓ టీబి ముక్త్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా చేస్తున్నటువంటి కార్యక్రమాల గురించి అలాగే టీబీ పేషెంట్ల నోటిఫికేషన్,ట్రీట్మెంట్,ఫాలోప్ గురించి వివరించడం జరిగింది.డా.సామ్రాట్ యాదవ్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సిడి మాట్లాడుతూ హైపర్ టెన్షన్,మధుమేహం,క్యాన్సర్ స్క్రీనింగ్ మొదలగు నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల గురించి ప్రివెన్షన్ ఆక్టివిటీస్ గురించి చెప్పడం జరిగింది.డా.అశ్విని డిప్యూటీ డీఎంహెచ్వో,నిజామాబాద్ డా.శ్వేత ప్రోగ్రామ్ ఆఫీసర్ మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ గురించి వివరించడం జరిగింది.డా.అశోక్ డిస్ట్రిక్ట్ ఇమ్యూనిజెషన్ ఆఫీసర్ మాట్లాడుతూ వ్యాక్సినేషన్ గురించి వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ దేవి నాగేశ్వరి,డాక్టర్ అశోక్,డాక్టర్ రాజు,డాక్టర్ అశ్విని,డాక్టర్ శ్వేత,డాక్టర్ సామ్రాట్ యాదవ్,డిపిఓ ఎన్ హెచ్ఎం,డిస్టిక్ క్వాలిటీ మేనేజర్,ఆల్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్,అర్బన్ ప్రైమరీ సెంటర్స్,బస్తీ దవఖానాలు,సబ్ సెంటర్ ఆయుష్మాన్ మందిర్ ఎంఎల్ హెచ్పిఎస్ హాజరు కావడం జరిగింది.

# గుడివాడలో ప్రధాన రహదారుల సమస్యలు పరిష్కారం

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**నిన్న రూ.2.50 కోట్లతో బైపాస్ రోడ్డు....**

**నేడు రూ.99 లక్షలతో కార్ల స్టాండ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**గుడివాడలో శూన్యం నుండి... అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నాం: ఎమ్మెల్యే రాము**

**ముందుగా మేజర్ రోడ్లు, డ్రైనేజీల సమస్యలను పరిష్కరిస్తున్నాం.**

**మారుమూల ప్రాంతాల్లో సైతం రహదారులు వేయించే బాధ్యత నాది.**

**ఒక్క సారిగా అన్ని మార్చలేము... ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి**



గుడివాడ డిసెంబర్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ )గత 20 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గుడివాడలో.. శూన్యం నుండి కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ముందుగా ప్రధాన సమస్యలు పరిష్కరిస్తున్నామని పేర్కొన్న ఎమ్మెల్యే రాము ప్రజల సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని అన్నారు. గుడివాడ పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఒకటైన గౌరీ శంకరపురంలోని కార్ల స్టాండ్ రోడ్డు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాము మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సి ఆర్ డి ఏ నిధులు రూ.99.09 లక్షలతో చేపట్టనున్న బీటి రోడ్డు, నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే రాము పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్ల స్టాండ్ వద్ద నుండి చిన్న శివాలయం వరకు పరిసరాలు పరిశీలించిన ఎమ్మెల్యే రాము.... ఆక్రమణల కారణంగా డ్రైనేజీ పూడిక పోవడాన్నీ గుర్తించారు. పూర్తి నాణ్యతతో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... గత కొన్ని దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉన్న మేజర్ రోడ్ల పనులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రధాన రహదారులు పనులు పూర్తి అయిన తర్వాత అంతర్గత రహదారులను కూడా వేస్తామని ప్రజలు అపోహలకు పోవద్దన్నారు. గుడివాడ అభివృద్ధికి శ్రీకారం చుట్టి ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామని, కానీ ఒక్కసారిగా మార్పు తీసుకురావడం సాధ్యం కాదని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. అందరి సహకారంతో గుడివాడలో ప్రజలందరి సమస్యలు పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎం ఈ ప్రసాద్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, పంద్రాజు సాంబయ్య, రెడ్డి షణ్ముఖ, మజ్జాడ నాగరాజు, గోకవరపు సునీల్, సిరిపురపు తులసీరాణి , బాలసాని భవాని శంకర్,యక్కలి మణిదీప్ ,మాదాల సునీత, రఘు ,ఇమ్మానుయేలు, రాజా ,వెంకటేష్, అనిల్ బాబు,ఏసుపాదం, మున్సిపల్ డీఈలు ,ఏఈలు పలువురు అధికారులు , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా టి.డబ్ల్యూ.జే.ఎఫ్ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా టి.ఎస్. చక్రవర్తి





ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి.డబ్ల్యూ.జే.ఎఫ్) ఖమ్మం జిల్లా అడ్‌హాక్ కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అధికారికంగా ప్రకటించారు. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని కోణార్క్ హోటల్‌లో నిర్వహించిన ఫెడరేషన్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, సీనియర్ జర్నలిస్ట్ ఎం.డి. సాదిక్ పాషా తదితరుల సమక్షంలో కమిటీ ఎన్నిక కాగా, మంగళ వారం ఈ కమిటీని ప్రకటించారు. ఖమ్మం జిల్లా అడ్‌హాక్





కమిటీ కన్వీనర్‌గా టి. సంతోష్ చక్రవర్తి, కో%-%కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, నానబాల రామకృష్ణ, వందనపు సామ్రాట్ లను నియమించినట్లు తెలిపారు. ఈ కమిటీ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో%-%కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. గోపాల్, పాల్వాయి జానయ్య, సీనియర్ జర్నలిస్ట్ సాదిక్ పాషా సహకారంతో జిల్లా స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఏర్పడిందని మామిడి సోమయ్య తెలిపారు.



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ కార్మిక శాఖ గుర్తింపు పొందిన తొలి జర్నలిస్టుల ట్రేడ్ యూనియన్ కూడా టి.డబ్ల్యూ. జే. ఎఫ్ నేనని అని ఆయన గుర్తు చేశారు. ఫెడరేషన్ ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధ సంఘం కాదని, పూర్తిస్థాయి స్వతంత్రంగా జర్నలిస్టుల పక్షాన పనిచేసే స్వతంత్ర సంఘమని ఆయన స్పష్టం చేశారు. కొంతమంది కావాలని ఈ సంఘాన్ని పార్టీ సంఘం లేదా పత్రిక సంఘంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు ఎవ్వరూ నమ్మవద్దని ఆయన కోరారు.జర్నలిస్టుల సమస్యలపై ధైర్యంగా పోరాడే వేదికగా టి.డబ్ల్యూ.జే.ఎఫ్ నిలుస్తుందని తెలిపారు. ఖమ్మం జిల్లా ఫెడరేషన్‌లో ఇప్పటికే ఉన్న పాత సభ్యులతో పాటు, కొత్తగా చేరేందుకు ముందుకు వచ్చే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను కూడా సభ్యులుగా చేర్చుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.

## ఎన్నికల విధుల కేటాయింపులో లోపించిన పారదర్శకత

పోలింగ్ తర్వాత రోజు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి.

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు డిమాండ్.



ఏన్కూర్ , నేటి శుభోదయం:: ఎన్నికల విధుల కేటాయింపులో పారదర్శకత లోపించిందని కొందరికి మూడు విడతలలో డ్యూటీలు మరికొందరికి అసలు డ్యూటీ లే వేయలేదని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి



డిఎస్. నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.మండల అధ్యక్షులు బి.రాంచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ .....పంచాయతీ ఎన్నికల డ్యూటీ ల కేటాయింపుల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకున్నాయన్నారు. ఇష్టారాజ్యంగా అధికారులు డ్యూటీలు వేశారని, కొందరికి రెండు విడతలు మరికొందరికి మూడు విడతల డ్యూటీలు వేశారన్నారు. అలాగే మరికొందరికి అసలు డ్యూటీ లే కేటాయించలేదన్నారు.అసలు డ్యూటీలు కేటాయించక పోవడం లో ఆంతర్యం ఏమిటో అర్థం కావటం లేదని వారు వాపోయారు.అధికారులు ఇష్టారీతిన డ్యూటీలు కేటాయించడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు.మూడు విడతల డ్యూటీలు పడ్డ వారి కి ఒక విడత డ్యూటీ రద్దుచేసి, అసలు డ్యూటీ పడని వారికి, ఒక విడత డ్యూటీ పడ్డవారి కి కేటాయించాలన్నారు. ఎన్నికలు పూర్తిచేసుకుని సుదూర ప్రాంతాల నుండి అర్ధరాత్రి తర్వాత స్వస్థలాలకు చేరుకునే అవకాశం ఉన్నందున పోలింగ్ మరుసటి రోజు ఓ.డి (ఆన్ డ్యూటీ) సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.సింగ్యా, వి.రమేష్, కే.శ్యామల, ఏ. సుస్మిత,మూడ్ పుల్లయ్య, జె.పుల్లయ్య,శ్రీదేవి, శంకర్రావు, రాఘవరావు, యం.నాగేశ్వరరావు, శ్యాం కుమార్, నరసింహారావు, జె.నాగేశ్వరరావు, హరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

**ఉపాధ్యాయుల సమస్యలు పట్టించుకోని అధికారులు**

**ప్రతిరోజు ముగ్గురు టీచర్లు పాఠశాలలో రాత్రి బస చేయాలంటూ ఉత్తర్వులు జారీ**

**ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలంటున్న టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్ ఈ.టి.ఎల్.ఏ**

**విరామం లేకుండా 30 గంటలు ఎలా పనిచేయాలంటున్న ఉపాధ్యాయులు**

**ఉపాధ్యాయులను మనుషులుగా గుర్తించాలంటూ డిమాండ్**

**ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు స్పందించాలంటున్న ఉద్యోగ సంఘాలు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఎంతో ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు ప్రస్తుతం అమల్లో ఉన్న అశాస్త్రీయమైన, నూతన జాతీయ విద్యా విధానానికి విరుద్ధంగా ఉన్న టైం టేబుల్ ను సవరించి 9:00 నుండి సాయంత్రం 4:30 వరకు మార్చాలంటూ ఉద్యోగ సంఘాలు ఎన్నో సార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా అధికారులు టైం టేబుల్ మార్చలేదు. ఇదిలా ఉండగా అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ (ముఖ్య గుర్తింపు హాజరు) అమలు చేయాలంటూ అధికారులు ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా విద్యార్థుల హాజరు నమోదు చేయడానికి గంట సమయం పడుతుంది. దీని కారణంగా మొదటి పీరియడ్ విద్యాబోధనకు ఆటంకం కలుగుతుందని ఉపాధ్యాయులు వాపోతున్నాను. టైం టేబుల్ సవరించి ఎఫ్ఆర్ఎస్ అమలు చేయాలంటూ ఉద్యోగులు కోరుతున్నారు. ప్రతిరోజు ముగ్గురు టీచర్లు పాఠశాలల్లో రాత్రి బస చేయాలంటూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేయడం తీవ్ర చర్చనీయంశంగా మారింది. విరామం లేకుండా ఉపాధ్యాయులు ఏకధాటిగా 30 గంటలు ఎలా పనిచేస్తారంటూ ఉపాధ్యాయులు ఉద్యోగ సంఘాలు ఆవేదన వ్యక్తం చేయటంతో పాటు ఉపాధ్యాయులను మనుషులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. అరకొర వసతులతో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు కూడా లేని అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలో ముగ్గురు టీచర్లు రాత్రి బస చేయటం సాధ్యం కాదంటూ, ఈరోజు జారీ చేసిన ఉత్తర్వులు వెంటనే ఉపసంహ రించుకోవాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వినతి పత్రాలు అందించి సంస్థ కార్యదర్శి కి పంపాలని విజ్ఞప్తి చేశారు. మైనార్టీ గురుకులాలల్లో అమలవుతున్న విధంగా టైం టేబుల్ సవరించడం, నైట్ స్టే డ్యూటీ చేసిన ఉపాధ్యాయులను మరుసటి రోజు ఉదయం 9 గంటలకు ఇంటికి పంపే విధంగా ఎస్సీ గురుకుల పాఠశాలల్లో కూడా ఉత్తర్వులు జారీ చేయాలని ఉపాధ్యాయులు ఉద్యోగ సంఘాలు కోరుతున్నారు. ఉపాధ్యాయులకు అదనపు విధులు కేటాయింపు ఉత్తర్వులను వెంటనే ఉపసంహ రించుకోవాలని, ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రులు స్పందించాలంటూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు డిమాండ్ చేశారు.

## గాంధీ భవన్ లో ఘనంగా సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకల లో పాల్గొన్న శ్రీజ్యోతి భీమ్ భరత్ గారు








రంగా రెడ్డి జిల్లా: నేటి శుభోదయ ప్రతినిధి 09డిసెంబర్ : హైదరాబాద్ లోనీ గాంధీ భవన్ లో టీ పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి అధ్యక్షతన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు గారితో పాటుగా పాల్గొన్న రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ గారు హాజరై ఏఐసిసి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ గారి జన్మదినోత్సవం సందర్భంగా వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలు ఘనంగా నిర్వహించి కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.. అనంతరం వారు మాట్లాడుతూ 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్యదినం... రాష్ట్రమిచిచ్చన సోనియమ్మ జన్మ దినం. తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియాగాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ...

## ఆసుపత్రిలో ప్రసవం - తల్లిబిడ్డ క్షేమం



పులిచెర్ల, డిసెంబర్ 9,(నేటి శుభోదయ) :తల్లి మరియు నవజాత శిశు ప్రాణభద్రతను కాపాడుకోవాలంటే ప్రతి గర్భిణీ తప్పనిసరిగా ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. దేవళంపేట గ్రామ పంచాయతి దిగువ మూర్తి వారి పల్లెకు చెందిన సురేష్ భార్య మౌనిక తన మూడవ కాన్పులో పండంటి పాపకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు డాక్టర్ అపర్ణ ఆధ్వర్యాన నిర్వహించిన ప్రసవంలో జన్మనిచ్చింది. తల్లిబిడ్డ సురక్షితంగా ఉండటం పట్ల కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వైద్యులు మాట్లాడుతూ ప్రసవ సమయంలో తల్లికి కలిగే రక్తస్రావం, అధిక రక్తపోటు, అనీమియా వంటి అకస్మాత్తు సమస్యలు తలెత్తినపుడు ఆసుపత్రిలో వెంటనే అత్యవసర చికిత్స అందించడం వల్ల తల్లికి పూర్తి ప్రాణభద్రత ఉంటుందని తెలిపారు. శిక్షణ పొందిన వైద్యులు, నర్సుల పర్యవేక్షణ వల్ల తల్లి-శిశువుకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయని పేర్కొన్నారు. శిశువు పుట్టిన వెంటనే శ్వాస సంబంధిత సమస్యలు, తక్కువ బరువు, ఇతర పుట్టుక లోపాలను తక్షణమే గుర్తించి చికిత్స చేయగల సదుపాయాలు పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నాయని తెలిపారు. పుట్టిన వెంటనే అవసరమైన టీకాలు కూడా వేయడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న జననీ సురక్ష యోజన, ఉచిత మందులు, పరీక్షలు, రవాణా సదుపాయాలు గర్భిణీలకు అందజేస్తున్నామని తెలిపారు. ప్రసవానంతరం తల్లి, శిశువుకు పూర్తి వైద్య సంరక్షణ అందుతుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకోవడం ద్వారా కుటుంబంపై ఆర్థిక భారం తగ్గడమే కాకుండా తల్లి-శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉండటం వల్ల కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ శ్రీదేవి, ఆరోగ్య పర్యవేక్షకురాలు ప్రమీల, స్టాఫ్ నర్సులు రేవతి, ఫెమీలా, సిబ్బంది జబీన్ తాజ్, సుమిత్ర మరియు ఆశా కార్యకర్త కళారంజని పాల్గొన్నారు.

## నేడు కల్లూరులో ఉచిత వైద్య శిబిరం




పులిచెర్ల, డిసెంబర్ 9,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం కల్లూరు. జిల్లా పరిషత్ విశ్రాంతి భవనంలో బుధవారం ఉదయం 9 గంటలకు తిరుపతి ప్రముఖ అమర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకుల కోరారు వివరాలకు. ప్రశాంత్. 83280 9764 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేడు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు



నేటి శుభోదయ వికారాబాద్ 09డిసెంబర్ : ఈ సందర్భంగా ఉద్యమ స్ఫూర్తిని, రాష్ట్ర వైభవాన్ని చాటే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ




అనంతరం, జిల్లా కలెక్టర్ సమక్షంలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు "తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకుంటామని, బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగమవుతామని" ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక వేదికపై కళాకారులు తెలంగాణ పౌరుషాన్ని, చరిత్రను గుర్తుచేసే నృత్యాలు, పాటలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్లు, లింగ్య నాయక్ జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ





శామీర్ పేట, డిసెంబర్ 9 : **(నేటి శుభోదయ):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద సిద్దిపేటకు చెందిన బేతిగంటి కార్తీక్ గౌడ్- స్రవంతి దంపతులు, కుమారుడు నిహాన్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. 9ఎస్ ఎమ్ పి టి 2 శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు

## వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండలంలో గంజాయి సాగు కలకలం

### బార్వాదు గ్రామంలో పత్తి పంట మధ్య గంజాయి సాగు – ఇద్దరు రిమాండ్



నేటి శుభోదయ వికారాబాద్ 09 డిసెంబర్ : వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండలంలోని బార్వాదు గ్రామం లో పత్తి పంట మధ్య గంజాయి సాగు చేస్తున్న దారుణం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన ప్రభాకర్ మరియు పెంటయ్య గంజాయి మొక్కలు పత్తి తోటలో నాటించి చట్టవిరుద్ధంగా సాగు చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు చాకచక్యంగా దాడి చేశారు. వికారాబాద్ పోలీసులు మైదానంలోకి దిగి, వారి దగ్గర నుండి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఇది సహజంగా రైతులు ఉపయోగించే భూమిలో జరగడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే పెంటయ్య పరారీ లో ఉన్నట్టు సమాచారం



**పోలీసుల హెచ్చరిక:**

ఈ తరహా అక్రమ గంజాయి సాగుపై తీవ్ర చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు తీసుకుంటే కఠినమైన శిక్షలు ఎదురవుతాయని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## సంపాదన మీద ఉన్నశ్రద్ధ అభివృద్ధిపై చూపించని ఎమ్మెల్యే శ్రీధర్

### అమాయకంగా ఓటువేసి అధికారం ఇవ్వడమే మా వర్గాల తప్పు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని రూరల్, డిసెంబర్-09 నేటి శుభోదయ : దుద్దిళ్ల శ్రీధర్ ఆయన కుటుంబానికి సంపాదన మీద చూపించే శ్రద్ధ అభివృద్ధిపై చూపించడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం అడవిసోమన్‌పల్లి మానేరుపై ఉన్న వంతెనను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్ రెండేళ్ల ప్రజాపాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో అడవిసోమన్‌పల్లి వంతెనను చూస్తేనే అర్థం అవుతోందన్నారు. వంతెనకు ఒకవైపు సగం వరకు సున్నం వేసి మరోవైపు వేయకుండా వదిలేశారని అన్నారు. రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మంత్రి సాధించిన ఘనకీర్తి ఇదేనని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు పీవీ నర్సింహారావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వంతెన నిర్మించారని, ఈనాడు కనీసం వంతెనకు సున్నం వేయించలేని పరిస్థితిలో మంత్రి ఉన్నారని ఆయన విమర్శించారు. ఆనాడు మంత్రిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంలోనే తాము చెప్పామని, 40ఏండ్లు మీ కుటుంబానికి అత్యధికంగా ఉన్న ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు అవకాశం ఇస్తే ఏం



చేశారని అన్నామన్నారు. నియోజకవర్గంలో రెడ్డీలు, వెలమలు, వైశ్యులు అధికంగా ఉన్నారని, బ్రాహ్మణ కులం తక్కువగా ఉన్నా అధికారం ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాడు పీవీ దగ్గర నుంచి మీ నాయన మీరు సుమారు 60ఏండ్లు పాలించిన పుణ్యాన మా ఆకలి తీరలేదని, గౌరవంగా బతికే పరిస్థితులు రాలేదని, ఇల్లు, ఉద్యోగం వైద్యం సక్కగా లేదని వీటన్నింటి మీద దృష్టిపెట్టాలని చెప్పామని గుర్తు చేశారు. అయినా మంత్రిగా మొదటి సంవత్సరం వృధా చేసి రెండో సంవత్సరం కూడా వృధా చేసిండని అన్నారు. ఇప్పటి వరకు 24నెలల్లో 24పైసల పని చేయలేదని చెప్పడానికి అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. కుర్చీ మీద, సంపాదించే సమయం మీద మీ కుటుంబానికి ఉన్న శ్రద్ధ నియోజకవర్గంలో ఉన్న 85శాతం బీసీ , ఎస్సీ మైనార్టీలపై లేదన్నారు. ఈ కులంలో పుట్టాలని అనుకున్నా అయినా మీ కోసమే ఈ కులంలో పుట్టానని శ్లోకాలు వల్లిస్తూ ఐస్ గడ్డతో చంపెస్తున్నాడని ఆయన వాపోయారు. సమాజాన్ని ఆకలితో ఉంచడానికి చూపించే శ్రద్ధ సమాజాన్ని అభివృద్ది చేయడంలో చూపించడం లేదన్నారు. మంత్రిగా రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో ఒక వంతెన కట్టినవా అని ప్రశ్నించారు. ఆనాడు పీవీ తర్వాత నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యే ఉన్న సమయంలో బ్రిడ్జిలు వంతెనలు , ప్రాజెక్టులు నిర్మించామని గుర్తు చేశారు. చెక్ డ్యాంలు నిర్మిస్తే వాటిని వృధా అన్నారని, కానీ ఈనాడు అవి ఎంత అద్భుతంగా కన్పిస్తున్నాయో గమనించాలన్నారు. ఎన్నికలు వస్తే నా తమ్ముడు నేను వస్తం మొన్నటి సారి వేయి రూపాయలు ఇచ్చినం లీడర్లను కోటి రూపాయలు పెట్టి కొనుగోలు చేసినం వచ్చేసారి ఐదు వేలు ఇస్తం రెండు కోట్ల వరకు ఇచ్చి లీడర్లను కొంటమని అహంకారంతో ఉన్నావే తప్ప ప్రజలపై ఏ మాత్రం ప్రేమ లేదన్నారు. ఎప్పుడు పైసలే గెలవవనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. దుద్దిళ్ల కులం కుటుంబం తక్కువ ఉన్నా ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న మా వర్గాలు అమాయకంగా నీతి జాతి తెలువక నీకు నీ కుటుంబానికి ఓట్లు వేయడమే తప్పు అయితాందన్నారు. ప్రతిపక్షాలు లేకుండా చేస్తామని, లీడర్లను కొనుగోలు చేస్తామని, ఎలాగైనా గెలుస్తామని అనుకోవడం మీ అమాయత్వమన్నారు. మమ్మల్ని అంతం చేయడం, కేసుల పాలు చేసే ప్రయత్నాలు చేయడం కాదని, నా కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పోరాటం చేస్తామని, అధికారం ఉంటే సమాజం మేలు కోసం, ప్రతిపక్షంలో ఉంటే ప్రభుత్వంతో పాటు మీ మెడలు వంచి పని చేయించుకోడమేనని అన్నారు. మంచితనం ముసుగులో ఉండి ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని బహిర్గతం చేస్తామన్నారు. అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి చూసి కాంగ్రెస్ పార్టీ, దుద్దిళ్ల కుటుంబం అవమానపడాలని ఆయన అన్నారు. కనీసం బ్రిడ్జికి సున్నం వేయించలేని దద్దమ్మ మంథని ఎమ్మెల్యే అని ఆయన అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో నాలుగు ఆఫీస్‌లు పెట్టి తమ్ముడితో భూములు, రియల్ దందా చేయిస్తున్నాడని ఆరోపించారు. వేల కోట్లుసంపాదిస్తున్న మంథని ఎమ్మెల్యే మంథని అభివృద్ధిపై శ్రద్ధ చూపడం లేదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు విలువను చాటి చెప్పి ప్రజలను చైతన్యం చేస్తామని, ప్రజాక్షేత్రంలో దుద్దిళ్లను దోషిగా నిలబెడుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు శ్రీ హర్షిని-రాకేష్, ఆరేపల్లి కుమార్, పుప్పాల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవమైన మూడు గ్రామ పంచాయతీలు



ఏన్కూర్, నేటి శుభోదయం:: మండల పరిధిలోని హిమాంనగర్, జన్నారం ఎస్టీ కాలనీ గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మంగళవారం అధికారులు తెలిపారు. హిమామ్ నగర్ పంచాయతీ నుంచి సర్పంచ్ స్థానానికి 3 నామినేషన్ దాఖలు అయ్యాయి. జన్నారం ఎస్టి కాలనీ పంచాయతీకి గాను ఇద్దరు నామినేషన్ వేగా ఒకరు విత్ డ్రా చేసుకోగా ఆ పంచాయతీకి పోటీ చేసిన బానోత్ మనీ అయ్యారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో మిగిలిన అభ్యర్థులు నామినేషన్ చేయడంతో



లకావత్ సరోజ, బానోత్ మణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతోపాటు హిమాంనగర్ పంచాయతీలోని వార్డు సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జన్నారం ఎస్టీ కాలనీలో 8 వార్డులకు గాను 7 వార్డులు ఏకగ్రీవం కాగా ఒక వార్డుకు ఎన్నికలు జరగనున్నాయి. ఇదిలా ఉండగా గంగుల నాచారం గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా మండలంలో రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మొత్తం 19 పంచాయతీలకు 54 మంది సర్పంచ్ అభ్యర్థులకు ఎన్నికలు జరగనున్నాయి. 128 వార్డులకు అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు.

## విలువల ఆధారిత జీవన విధానాల

### ప్రాముఖ్యతలను విద్యార్థినులు తెలుసుకోవాలి

### ఇషా ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్స్



విజయవాడ, డిసెంబర్ 9 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ): మానసిక ధృఢత్వం, ఆత్మపరిశీలన, విలువల ఆధారిత జీవన విధానాల ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకోవాలని ఇషా ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్స్ అన్నారు. మంగళవారం శ్రీ దుర్గమల్లేశ్వర సిద్దార్ధ మహిళా కళాశాలలో వాల్యూస్, నోమోర్ టియర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఇషా ఫౌండేషన్ సహకారంతో మీరాకీల్ ఆఫ్ మైండ్ – ఫ్రమ్ స్ట్రెస్ టు స్ట్రెంగ్త్ కార్యక్రమంలో పాల్గొని



మాట్లాడారు. మనసు ప్రశాంతత భావోద్వేగ సమతుల్యం, ఒత్తిడిని శక్తిగా మార్చుకునే ప్రాయోగిత పద్ధతులను అలవర్చుకోవాలని కోరారు. ధ్యానం, శ్వాస, ఆలోచనాదోరని ద్వారా ప్రభావ వంతమైన పద్ధతులను అలవారాచుకోవాలన్నారు. ప్రతి రోజు ఎదురయ్యే ఒత్తిడిని ఎలా సమర్ధవంతంగా ఎదుర్కోవాలో విద్యార్థినులకు తెలియచేశారు. విద్యార్థినులకు మానసిక, ఆత్మపరిశీలనపై అవగాహనకల్పించిన ఇషా ఫౌండేషన్ బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ వి. వి. సుబ్రహ్మణ్య కుమార్, కమిటీ కన్వీనర్ ఎం. రాధికలు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలలో అర్హత లేని ప్రిన్సిపాల్

### జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు

### నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ డిప్యూటీ చైర్మన్.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER, NIZAMABAD.
Present: Sri. P.Ashok.,M.Sc.,M.Ed.

Rc.No.4192/B2/2025. Date: 01/12/2025

Sub:- School Education-Representation on appointment of Unqualified Principal and non-Compliance of staff qualification norms at Arabindho High School,Brindavan Colony,Dubba,Nizamabad-Certain Instructions Issued-Reg.

Ref:- Representation of National Consumer Rights Commission Tukuntla Vishal Deputy Chairman Lr.No:0112506Dt:28.11.2025.

************

The Mandal Education Officer(North) Nizamabad informed that, under reference cited, a representa[tion] has been received from Tukuntla Vishal Deputy Chairman, National Consumer Rights Commission Telanga[na] Were in he stated that, the management of Arabindho High School,Brindavan Colony,Dubba,Nizamabad as appointed Unqualified Principal namely Smt.Vujagiri Pavani and also Unqualified teaching staff and reque[sted] to verify the qualifications of Principal and staff with actual Physical Presence of all above whether they ma[...] the approved staff list and requested to take appropriate action against the school management.

Therefore, the Mandal Education Officer(North) Nizamabad is instructed to go through the representat[ion] and Enquire and submit detailed report in the matter within (03) Days for taking further action in the matter.

The receipt of these proceedings should be acknowledged.

District Educational Officer, Nizamabad.

To,
The mandal Education Officer(North) Nizamabad.
Copy to National Consumer Rights Commission Tukuntla Vishal Deputy Chairman

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ: నిజామాబాద్ నగరంలోని ప్రైవేట్ పాఠశాల అయిన అరబిందో హైస్కూల్ లో విద్యాశాఖకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నియమాలను పట్టించుకోకుండా పాఠశాల నిర్వహిస్తున్నారని జాతీయ వినియోగదారుల ఫోరమ్ తెలంగాణ శాఖ డిప్యూటీ చైర్మన్ టీ.విశాల్ జిల్లా అధికారులకు లేఖ ద్వారా పిర్యాదు చేశారు. అర్హతలేని వ్యక్తిని పాఠశాల ప్రిన్సిపల్ గా నియమించినట్టూ తెలిపారు. ప్రిన్సిపల్ నియామక ప్రక్రియలో ప్రభుత్వ ప్రమాణాలు పాటించకుండా, అర్హతలు పూర్తిగా లేని పుజాగిరి పావని ని ప్రిన్సిపల్ గా నియమించారని జాతీయ వినియోగదారుల హక్కుల సంఘం దృష్టికి వచ్చిందన్నారు. ప్రిన్సిపల్ పదవి అనేది ఒక బాధ్యతాయుతమైన స్థానమని సంబంధిత విద్యార్హతలు, అనుభవం, నిర్వహణ సామర్థ్యాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అయితే పాఠశాల నిర్వహణ పారదర్శకత లేకుండా నియామకం చేపట్టిందనే అనుమానం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జాతీయ వినియోగదారుల ఫోరమ్ తరపున జిల్లా విద్యాధికారి, జిల్లా కలెక్టర్ లకు అధికారిక నోటీసులు పంపించామన్నారు. పాఠశాలలో నియామక ప్రమాణాలు అర్హత పత్రాలు, నిర్వహణ విధానాలపై తక్షణ విచారణ చేపట్టాలని కోరామన్నారు. అవసరమైతే చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## ఘనంగా చందానగర్ లో మైనారిటీ నాయకుల జన్మదిన వేడుకలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: శేరిలింగంపల్లి నియోజకవర్గం కు చెందిన శేరిలింగంపల్లి మైనారిటీ ఛైర్మెన్ ఖాజా అజీముద్దీన్ జన్మదిన వేడుకలు చందానగర్ లో సోమవారం రోజున



ఘనంగా నిర్వహించారు. తొలుత వారిని శాలువాలతో సత్కరించి పూల మాల వేసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రంగా రెడ్డి జిల్లా మైనారిటీమైనారిటీ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ కుమారుడు అలీ అహ్మద్ ఖాన్ జన్మదిన వేడుకలు మంగళవారం రోజు వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్, చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి , ఆలీ బాబా, నందు, లతీఫ్ ఖాన్, రాములు తదితరులు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్,అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి దశలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జనరల్ అబ్జర్వర్ శ్యాంప్రసాద్ లాల్ సమక్షంలో మంగలవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎన్.ఐ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని



మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే




నందివాడ, డిసెంబర్ 9 (అజయ్ నారగాని – నేటి శుభోదయ ): నందివాడ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నందివాడ కే కన్వెన్షన్ ప్రాంగణంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెలోషిప్ పెద్దలు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము... క్యాండిల్ సర్వ్ చేస్తూ క్రైస్తవ విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులందరూ క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. దేవదేవుడైన క్రీస్తు దేవుడు కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, క్రిస్టియన్ సెల్ అధికార ప్రతినిధి కొడాలి విజయ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి కుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, సీతయ్య, లోకేష్, అంజి రెడ్డి, సాల్మన్, యేసుపాదం, జనసేన నాయకులు కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఫెలోషిప్ పెద్దలు రత్నాకర్, హొసన్నా మినిస్ట్రీస్ యెహను, జోషవ, సతీష్, రవి, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

## కాటారం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పంతకాని సడవలి



మంథని/కాటారం, డిసెంబర్-09 నేటి శుభోదయ : మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు కాటారం పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పంతకాని సడవలిని ఎంపిక చేసినట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యువనాయకుడు జక్కు రాకేష్ లు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు క్రమశిక్షణతో పంతకాని సడవలి గెలుపు కోసం కృషి చేయాలని వారు కోరారు. పార్టీ ఆదేశాలను దిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని, కావున కార్యకర్తలు, నాయకులు అధిష్టానం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు.

## శ్రీ ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న

### యలమంచి ఉదయ్ కిరణ్ టీం సభ్యులు...



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : మియాపూర్ స్టాలిన్ నగర్ లో ఎల్లమ్మపోచమ్మ దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ స్టాలిన్ నగర్లో నిర్వహించిన పవిత్ర శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు యలమంచి ఉదయ్ కిరణ్ ను శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో వంశీ, గోకినేపల్లి రమేష్, రత్నాచారి, వాసు, రాహుల్, గోపి, వినోద్, వినయ్ పాల్గొని, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి దివ్య ఆశీర్వాదాలు అందుకున్నారు.ఈ మహోత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది కల్యాణం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం, ఇందులో పెద్ద సంఖ్యలో భక్తులకు ఆత్మీయతతో, సేవాభావంతో అన్నప్రసాదం అందించారు.

## కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు

### తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో మంగళ వారం తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహించారు.వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు పాల్గొని జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు.ఈ






సందర్భంగా కలెక్టరేట్ లో నూతనంగా నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రోడ్లు- భవనాల శాఖ కార్యనిర్వాహక అభియంత(ఎస్.ఈ)కె.సర్దార్ సింగ్ ఆవిష్కరించారు.రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన నమూనాను అనుసరిస్తూ జిల్లాలలో కూడా తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆకట్టుకునే రీతిలో,స్ఫూర్తిదాయకంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం అందరినీ ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం





నేటి శుభోదయ ప్రతినిధి : కిస్మత్పూర్ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కిస్మత్పూర్ మాజీ సర్పంచ్ అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి నివాసంలో మంగళవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ పూజా కార్యక్రమం లో స్థానిక ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వామి మాలదారులతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి భజన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన మండపంపై అయ్యప్ప స్వామితో పాటు కుమారస్వామి,గణేష్ ప్రతిమలు చూడముచ్చటగా కనిపించాయి. అయ్యప్ప స్వామి మహా పడిపూజ అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రవి కుమార్ యాదవ్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయప్రతినిధి: మియాపూర్ డివిజన్,స్టాలిన్ నగర్ కాలనీలో వైభవంగా రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై , ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి కోరుకున్నానన్నారు, మన తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను రేపటి తరానికి తెలియజేస్తూ ప్రతి కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు, కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రభాకర్, రమేష్, ముకేష్, శంకర్, దత్తపాణి, చంద్రమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, నవీన్ యాదవ్, రాము, హరి మొదలగువారు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులను పారదర్శకంగా నిర్వహించాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ: పోలింగ్ విధులను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. రెండవ విడతగా గ్రామ పంచాయతీ ఎన్నికల విధులలో పాల్గొనే ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శనివారం నిజామాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను సందర్శించిన సందర్భంగా కలెక్టర్ పోలింగ్ విధులను నిర్వహించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని,ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న తప్పిదానికి సైతం ఆస్కారం కల్పించకూడదని అన్నారు.ఓటరు జాబితాను పక్కాగా పరిశీలించుకోవాలని,ఆ జాబితాకు అనుగుణంగా ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.సమయ పాలనను పాటిస్తూ,సకాలంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని,పోలింగ్ మెటీరియల్ ను తీసుకోవాలని అన్నారు.చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు,ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని,అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను



చక్కబెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఓటింగ్ విషయంలో నూటికి నూరు శాతం గోప్యత అమలు జరిగేలా చూడాలన్నారు. ఓటరు ఐ.డీ.,ఆధార్ కార్డులే కాకుండా ఎన్నికల సంఘం నిర్దేశించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు.పోలింగ్ కేంద్రానికి వచ్చి బ్యాలెట్ పత్రం పొందిన ఓటరు తప్పనిసరిగా ఆ పత్రాన్ని బ్యాలెట్ బాక్సులో వేసి ఓటు హక్కు వినియోగించుకునేలా నిశిత పరిశీలన చేయాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క బ్యాలెట్ పత్రం కూడా బయటకు వెళ్లకూడదని కలెక్టర్ జాగ్రత్తలు సూచించారు.టెండర్ ఓటుకు ఆస్కారం లేకుండా పక్కాగా పరిశీలన జరపాలని సూచించారు.స్టేజ్-2 అధికారులు మినహా మిగతా మరెవరి వద్ద కూడా సెల్ ఫోన్లు ఉండకూడదని,పోలింగ్ కేంద్రం బయట సెల్ ఫోన్లను తీసుకుని భద్రపర్చేలా కౌంటర్ ఏర్పాటు చేయించాలని అన్నారు.అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి వెళ్లేందుకు అనుమతించాలని అన్నారు.ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలని,పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను యధాతథంగా అమలు చేయాలే తప్ప,సొంత నిర్ణయాలకు తావు కల్పించకూడదని హితవు పలికారు.ఎన్నికల విధులలో అనవసర పొరపాట్లకు ఆస్కారం కల్పిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,సజావుగా పూర్తయ్యేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు.కాగా పోలింగ్ శాతం,ఓట్ల లెక్కింపు వివరాల ప్రకటనలో తొందరపాటు ప్రదర్శించకూడదని,పక్కాగా నిర్ధారణ చేసుకున్న తరువాతనే ఓటింగ్ శాతాన్ని,కౌంటింగ్ వివరాలను వెల్లడించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ లు నెలకొల్పి ఓటర్లకు సహాయపడేలా బీ.ఎల్.ఓలను అందుబాటులో ఉంచాలన్నారు.ఎలాంటి సందేహాలు ఉన్నా,ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లను ఎవరు కూడా ప్రలోభాలకు గురి చేయకుండా చూడాలన్నారు.ఇదిలాఉండగా,డిచ్పల్లి మండల కేంద్రంలో పీ.ఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.వీ.శ్యాంప్రసాద్ లాల్ పాల్గొని సూచనలు చేశారు.శిక్షణ తరగతుల్లో స్థానిక అధికారులు,స్టేజ్ -2 రిటర్నింగ్ అధికారులు,మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## విత్తన,విద్యుత్ బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలి:ఎస్.కె.ఎం డిమాండ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ: విత్తన,విద్యుత్ బిల్లులను పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని ఆ బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్ కే యం జిల్లా కన్వీనర్ వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు.మంగళవారం ఎస్కేయం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా డిచ్పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ చిన్న రైతులను తొలగించి,భారతదేశ విత్తన సార్వభౌమత్వాన్ని కొన్ని బహుళజాతి,దేశీయ గుత్తాధిపతులకు అప్పగించాలనే ఆర్ఎస్ఎస్,బిజెపి యొక్క పెద్ద రాజకీయ ప్రాజెక్టులో విత్తన బిల్లు భాగం అని అన్నారు.రైతుల హక్కులను,రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడం ద్వారా గుత్తాధిపతులు విత్తనాలను దోపిడీ చేసే ధరలను సులభతరం చేయడం ద్వారా రైతులను పిండడం,దోచుకోవడాన్ని వేగవంతం చేయడానికి అవసరమైన నిబంధనలు ఈ బిల్లులో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.విత్తనాల బిల్లు 2025 ముసాయిదా భారతదేశ నియంత్రణ నిర్మాణాన్ని పిపివిఎఫ్ఆర్ (మొక్కరకాలు,రైతులహక్కులు రక్షణ)చట్టం-2001సీబీడీ(జీవ వైవిధ్యంపై సమావేశం)కింద భారతదేశం యొక్క అంతర్జాతీయ నిబద్ధతలకు భిన్నంగా చేస్తుందన్నారు.విత్తన రంగంలో సమతుల్యతను పెద్ద కార్పొరేట్ లకు అనుకూలంగా మారుస్తుందని



విమర్శించారు.2025 ముసాయిదా విద్యుత్ బిల్లు భారత విద్యుత్ వ్యవస్థను పెద్ద ఎత్తున ప్రైవేటీకరణ,వాణిజ్యీకరణ,కేంద్రీకరణ కోసం రూపొందించబడిందని ఆరోపించారు.ఇది అమలు చేస్తే దశాబ్దాలుగా నిర్మించిన సమగ్ర,సామాజికంగా నడిచే విద్యుత్ చట్రాన్ని కూల్చివేసి,విద్యుత్ పంపిణీ ఉత్పత్తి యొక్క అత్యంత లాభదాయక విభాగాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తుందని చెప్పారు.ప్రభుత్వ రంగం నష్టాలు,సామాజిక బాధ్యతలను భరించవలసి ఉందన్నారు.క్రాస్-సబ్సిడీలను తొలగించడం వల్ల పేద,గ్రామీణ కుటుంబాలకు విద్యుత్ సుంకాలు పెరుగుతాయని దీని మూలంగా అసమానతలు పెరుగుతాయన్నారు. రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుందని అన్నారు.కార్పొరేట్ ప్రయోజనాలతో నడిచే ఈ చర్య ప్రజలకు,రైతులకు,కార్మికులకు వ్యతిరేకం. ముసాయిదా విద్యుత్ బిల్లునురద్దు చేసే వరకు ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించు కోవాలన్నారు. విద్యుత్ కార్మికుల సంఘాలతో సమన్వయ సమావేశాలను నిర్వహిస్తా మన్నారు. భారతదేశంలో వ్యవసాయ సంక్షోభం తీవ్రమవుతున్న సమయంలో ఆర్ఎస్ఎస్, బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ అత్యంత కార్పొరేట్ అనుకూల బిల్లులను తీసుకువస్తోందని అన్నారు. వ్యవసాయంపై పెరుగుతున్న కార్పొరేట్ నియంత్రణ వ్యవసాయ సంక్షోభం,వ్యవసాయ ఆత్మహత్యలను తీవ్రతరం చేస్తుందని అనేక శాస్త్రీయ అధ్యయనాలు నిరూపించాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా నాయకులు జేపీ గంగాధర్,వాసరి సాయినాథ్, గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపరిష్కారంలో జాప్యం చేస్తే...సహించం

### జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర.

### టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య.

### ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా మహాసభ.




కుత్బుల్లాపూర్/మేడ్చల్,( నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 09: జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో “రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర” నిర్వహించి, వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ,ఏ ఒక్క రాజకీయ పార్టీకి,పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరఘషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలున్నాయని చెప్పారు. ఈమధ్య కొంతమంది స్వార్థపరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తుల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉన్న సంఘాల్లో ఒక సంఘం బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలికి అభాసుపాలైందని, మరో సంఘం అధికార పక్షాన నిలబడి అభాసు పాలవుతుందని, జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఫెడరేషన్ అని అన్నారు. రాష్ట్రంలో నెంబర్ సంఘంగా ఎదుగుతున్న తరుణంలో కొందరు స్వార్థ పరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నారని, ఆ కుట్రలో భాగంగానే బసవపున్నయ్య అనే వ్యక్తి సంఘాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నాడని మామిడి సోమయ్య మండిపడ్డారు. జర్నలిస్టుల జీవితాలను తాకట్టు పెట్టే విధంగా ఆయన వ్యవహార శైలి ఉందని ఆరోపించారు. ఎదుగుతున్న సంఘాన్ని తన చేష్టలతో వెనుక్కి నెట్టి సంఘం పరువు తీశాడని అన్నారు. ఫెడరేషన్ ఎంతోమంది జర్నలిస్టుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని,ఈనాడు ఒక మంచి సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, కేంద్రం పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రైల్వే రాయితీ పాసులను జర్నలిస్టులకు తిరిగి ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ కో- కన్వీనర్ వల్లాల జగన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలన్నారు. మరో కో- కన్వీనర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ కార్యాచరణ ప్రకటించాలని నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజు గౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, వర్కింగ్ ప్రసిడెంట్ శివ,మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

### టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యవర్గం.

టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులుగా కావలి మోహన్,మనం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా గడ్డమీది అశోక్, సహాయ కార్యదర్శులుగా శంకర్, సంతోష్ రెడ్డి, పర్వేజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా రమేష్, చిన్నబాబు,కోశాధికారిగా అమరేందర్ గౌడ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా బాల్ రాజ్ పటేల్,కార్యవర్గ సభ్యులుగా లింగారెడ్డి, సౌభాగ్య, రాజు, కొండల్ రెడ్డి, చైతన్య, రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపల్లి పద్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తన్నీరు శ్రీనివాస్, బెలిదె అశోక్, యావపురం రవి ఎన్నికయ్యారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
బుధవారం - 10 - డిసెంబర్ - 2025

## రైతులు పండించిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తాం

### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం, డిసెంబర్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): రైతుల వద్ద ఉన్న ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రైతులకు భరోసా ఇచ్చారు. మంగళవారం సాయంత్రం గన్నవరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి రైతు సేవా కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను, రైతులకు ధాన్యం చెల్లింపులను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలోని లక్ష్మీ మారుతి రైస్ మిల్లును సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గత నెలలో వచ్చిన మెంతా, దిత్వా తుఫాన్ ల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, తుఫాన్ భారీ నుండి పంటను రక్షించుకునేందుకు యంత్రాల సాయంతో వరి కోతలు పూర్తి చేసారని యంత్రాలతో కోసిన ధాన్యం లో తేమ శాతం అధికంగా ఉంటుందన్నారు.



రైతులు దాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టాలని తేమశాతం 17 లోపు వచ్చే వరకు అరబెట్టాలని సూచించారు. 17 లోపు తేమశాతం ఉంటే ప్రభుత్వ మద్దతు ధర బస్తాకి రూ. 1777లు వస్తుందన్నారు. బాపులపాడు మండలంలో 32,693 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాల్సి ఉండగా ఇప్పటివరకు 4,855 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామన్నారు. గన్నవరం మండలంలో 31,316 మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను 6,945 మెట్రిక్ టన్నులు, ఉంగుటూరు మండలంలో 69,470 మెట్రిక్ టన్నులకు గాను 18,968 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించినట్లు యార్లగడ్డ వివరించారు. ప్రభుత్వం సేకరించిన ధాన్యానికి 48 గంటల్లో రైతులు ఖాతాలో డబ్బు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు సూచించారు. తేమశాతం విషయంలో స్వల్ప తేడా ఉన్నప్పటికీ రైతులకు మద్దతు ధర లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, తహసిల్దార్ శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిరోధక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, డిసెంబర్-09 నేటి శుభోదయ : 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి అవినీతి నిరోధక దినోత్సవం ను పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు , ఆ హక్కును లంచం తో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'ఆటో డ్రైవర్లు అందరూ విధిగా తమ యూనిఫామ్ ధరించాలి,, ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలి..'

### ఆటో యూనియన్ సభ్యుల అవగాహన సదస్సులో కోరుకొండ ఎస్సై ఎస్.శ్రీనివాస్



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు నార్త్ జోన్ డిఎస్పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో, కోరుకొండ సిఐ సత్యనారాయణమూర్తి పర్యవేక్షణలో కోరుకొండ ఎస్సై ఎస్ శ్రీనివాస్ కోరుకొండ మండలంలో గల ఆటో యూనియన్ సభ్యులకు మరియు డ్రైవర్లకు,ఓనర్లకు మోటార్ వెహికల్ చట్టం మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల అందరూ ఆటోకు సంబంధించిన తగు పత్రాలు అన్నీ కూడా ఫోర్స్ లో ఉండాలని మరియు డ్రైవర్లు అందరూ విధిగా తమ యూనిఫామ్ ధరించాలని సూచించారు. అలాగే ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని , రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పలు అంశాలపై అవగాహన కల్పించారు.



## జాతీయస్థాయి యోగా పోటీలకు వేదిక కానున్న బాపట్ల నియోజకవర్గం...

### ప్రతిష్టాత్మకంగా నిర్వహించి యోగా విశిష్టతను ప్రపంచానికి చాటి చెబుదాం...

### బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ..



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 9 : జాతీయస్థాయి యోగాసన పోటీలకు బాపట్ల నియోజకవర్గం వేదిక కానున్నదని, బాపట్ల మండలంలోని జిల్లేళ్లమూడి విశ్వజననీ పరిషత్ ప్రాంగణంలో డిసెంబర్ 27 28 29 తేదీలలో జరిగే ఈ కార్యక్రమాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. మం గళవారం బాపట్ల మండలంలోని జిలేళ్ళ మూడి గ్రామంలో విశ్వజనని పరిషత్ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పరిశీలించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపిక కాబడిన అభ్యర్థులు ఈ పోటీలకు తరలి రానున్న నేపథ్యంలో వారికి వసతి,బస, భోజనం తదితర ఏర్పాట్లు అదేవిధంగా పోటీలు జరిగే ప్రదేశం, సభాస్థలి వంటి వివిధ ఏర్పాట్లపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పలువురు మంత్రులు, అతిథులను ఆహ్వానించి , ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ద్వారా యోగ విశిష్టతను మరో మారు సమాజానికి చాటిచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆంధ్ర యోగ అసోసియేషన్ అధ్యక్షులు కళ్ళం హరినాద్ రెడ్డి, కార్యదర్శి అల్లాడి రవికుమార్, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, శీలం శ్రీనివాసరావు, రెడ్డి నాగరాజు, డాక్టర్ సిద్ధార్థ, వీరభద్ర రావు, పిన్ని బోయిన శ్రీమన్నారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చరిత్రలో కేసీఆర్ సంతకం చెరిపేస్తే చెరిగిపోదు

## కేసీఆర్ పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్ర సాధన

## పండుగ వాతా వరణంలో ఘనంగా 'విజయ్ దివస్'

## బీఆర్ఎస్ నేత,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 09 నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో కేసీఆర్ సంతకం చెరిపేస్తే చెరిగిపోయేది కాదని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూరు మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు2009లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన డిసెంబర్ 9వ తేదీ విజయ్ దివస్ ను మంగళవారం నిజామాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ'తెలంగాణ వచ్చుడో,కేసీఆర్ సచ్చుడో',నేను చస్తే శవయాత్ర,తెలంగాణ వస్తే జైత్రయాత్ర అన్న నినాదంతో




నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని గుర్తు చేశారు.ఆనాటి కేసీఆర్ దీక్ష ఢిల్లీ పీఠాలనే కదిలించి డిసెంబర్ 9న చిదంబరం ప్రకటన చేశారని ఆయన పేర్కొంటూ 2014 జూన్ 2 తెలంగాణ స్వరాష్ట్ర అవతరణ తో సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైందన్నారు.కేసీఆర్ దీక్షా దివస్ లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదని,ఆ ప్రకటనే లేకుంటే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమే లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలోనే ప్రతీ ఏటా నవంబర్ 29వ తేదీన దీక్షాదివస్,డిసెంబర్9వ తేదీన విజయ్ దివస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష,ఆశలు ఫలించిన సుదినంగా జీవన్ రెడ్డి అభివర్ణించారు.తెలంగాణ ప్రజల్లో ఉన్న పౌరుషాన్ని మండించటంలో కేసీఆర్ అగ్గిమంటై నిలిచారన్నారు. తెలంగాణ మహోన్నత సంకల్పాన్ని గాంధేయ మార్గంలో రాజకీయ ప్రక్రియగా మలిచి దాన్ని లక్షలాది ప్రజల సింహగర్జనగా,జనఘోషగా కేసీఆర్ మార్చగలిగారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.కేసీఆర్ అన్నికోణాల నుంచి ఉద్యమాన్ని రగిలించి ఆమరణ నిరాహారదీక్షకు దిగారన్నారు.2009 నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజులు కేసీఆర్ చేసిన ఆమరణ దీక్ష మొత్తం తెలంగాణ సమాజాన్ని కదిలించిందన్నారు.29న సిద్దిపేటలో ఆమరణ దీక్షను అడ్డుకుని అరెస్టు చేయటంతో తెలంగాణ అట్టుడికిపోయిందని,కేసీఆర్ తన మాటల్ని తూటాలుగా మార్చారని,ప్రజా ఉద్యమాన్ని రాజకీయ ఉద్యమ ప్రక్రియగా మలిచారని ఆయన కొనియాడారు. అమరుల త్యాగాలతో తెలంగాణ తల్లడిల్లుతుంటే కేసీఆర్ తన ఆమరణ నిరాహార దీక్షతో కేంద్రం కళ్లు తెరిపించారన్నారు.2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ప్రక్రియ ప్రారంభం అన్న ప్రకటన తెప్పించగలిగిన ధీశాలి,శక్తిమంతుడు కేసీఆర్ అని ఆయన ఉద్ఘాటించారు.తెలంగాణ ప్రజలంతా ఏదైతే కోరుకున్నారో దాన్ని సాధించిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడిగా కేసీఆర్ చరిత్రలో మిగిలిపోయారన్నారు.

### ఆది నుంచి తెలంగాణ విలన్ కాంగ్రెస్

తెలంగాణను నెహ్రూ తీసుకెళ్లి ఆంధ్రప్రదేశ్ లో కలిపిన నాటినుంచి రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా నేటి వరకు తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీయేనని ఆయన మండిపడ్డారు.డిసెంబర్ 9 ప్రకటన నుంచి వెనకడుగు వేసిన కాంగ్రెస్ మోసం వల్లే దాదాపు వెయ్యి మంది యువకుల బలిదానాలు జరిగి తెలంగాణ గడ్డ నెత్తుటి నేలగా మారిందన్నారు.కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సిద్ధించిందే తప్ప కాంగ్రెస్ దయాదాక్షిణ్యంతో రాష్ట్రం రాలేదన్నారు.

### తెలంగాణ ద్రోహులు కాంగ్రెస్,బీజేపీ లు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు విఫల ప్రయోగంగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్,బీజేపీ కుట్రలు చేస్తున్నాయని జీవన్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం రాకముందు,వచ్చిన తరువాత కూడా కాంగ్రెస్,బీజేపీ లు ముమ్మాటికీ తెలంగాణ ద్రోహులేనని ఆయన మండిపడ్డారు.పదేళ్లుగా విభజన హామీలు అమలు చేయకుండా, నిధులివ్వకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వం హింస పెడుతున్నదన్నారు. పైగా స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీనే పలు సందర్భాలలో తల్లిని చంపి బిడ్డకు పురుడు పోశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుపై అక్కసు వెళ్లగక్కారని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.

### మోడీ,చంద్రబాబు లు ఆదేశిస్తారు, రేవంత్ రెడ్డి పాటిస్తారు

అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని,తెలంగాణ పొద గిట్టని రేవంత్ రెడ్డి సీఎం అయిన రోజు నుంచి మళ్లీ ద్రోహానికి బీజం పడిందని ఆయన అన్నారు.మోడీ,చంద్రబాబు లు ఆదేశిస్తారు,రేవంత్ రెడ్డి పాటిస్తారు అని ఆయన ఎద్దేవా చేశారు.జెండాలు వేరైనా ఈ ముగ్గురి ఎజెండా తెలంగాణ రాష్ట్ర నాశనమేనని ధ్వజమెత్తారు.ఈ దుష్టత్రయం కుట్రలో భాగమే తెలంగాణ అభివృద్ధి సంక్షేమానికి సమాధి చేసి అవినీతి అరాచకాలకు పునాది వేశారని జీవన్ రెడ్డి విమర్శించారు.

### తెలంగాణ రైజింగ్ కాదు,రాష్ట్ర సంపద క్లోజింగ్,స్వరాష్ట్ర అస్తిత్వం లూజింగ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఊదరగొడుతున్నట్లు అది తెలంగాణ రైజింగ్ కాదు,రాష్ట్ర సంపద క్లోజింగ్,స్వరాష్ట్ర అస్తిత్వం లూజింగ్ అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.ఫ్యూచర్ సిటీ పేరుతో టెంట్లు వేసి నిర్వహిస్తున్నది తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కాదని,తెలంగాణ క్లోజింగ్ కాంగ్రెస్ గోబెల్స్ సమ్మిట్ అని ఆయన ఎద్దేవా చేశారు.భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో రేవంత్ హంగామా మోడీ చంద్రబాబు ఆడిస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రం దివాలా తీసిందని తెలంగాణ రాష్ట్రం పరువు తీసిన సీఎం రేవంత్ రెడ్డి అప్పుల కోసం పోతే తనను బ్యాంకర్లు చెప్పులెత్తుకెళ్ళే దొంగను చూసినట్టు చూస్తున్నారని తెలంగాణ ఇజ్జత్ తీసిండన్నారు. ఇలాంటి స్ట్రెచర్ లేని రేవంత్ ఫ్యూచర్ సిటీ కడతానంటే నమ్మేదెవరు?అని ఆయన ప్రశ్నించారు.ఫ్యూచర్ సిటీ వెనుక మోడీ,చంద్రబాబులు ఉన్నారని ఆయన ఆరోపించారు.దేశ రెండో రాజధానిగా హైదరాబాద్ ను అప్పగించి తెలంగాణ గుండెలో గునపం దింపే కుట్రలో భాగమే ఫ్యూచర్ సిటీ అన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు.రెండో రాజధాని పేరుతో తెలంగాణ దోపిడీకి బీజేపీ నార్త్ ఇండియా కంపెనీ తెలంగాణను కబళించే కుట్ర చేస్తున్నారని,బ్రిటిషర్స్ ఈస్టిండియా కంపెనీని మించిన దోపిడీ కంపెనీ కాంగ్రెస్ కూడా తెలంగాణను దోచుకునే పన్నాగంతో పావులు కదుపుతోందని జీవన్ రెడ్డి అన్నారు.దోపిడీ ఎత్తులతో ఆంధ్రోళ్ళు,గుజరాతీ బేరగాళ్లు,బీహారీ నేరగాళ్లతో తెలంగాణను ఆగం చేసే కుతంత్రం సాగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు విఫల ప్రయోగమని నమ్మబలికే కుట్రలు ఊపందుకున్నాయన్నారు.మోడీ,చంద్రబాబు,రేవంత్ లను నమ్మితే తెలంగాణకు మళ్ళీ బానిసత్వమేనని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ ను దేశ రెండో రాజధాని చేసే కుట్రలపై తెలంగాణ సమాజం తిరగబడాలని ఆయన పిలుపునిచ్చారు.నవంబర్ 29దీక్షా దివస్,డిసెంబర్ 9 విజయ్ దివస్ స్ఫూర్తితో కేసీఆర్ రగిలించిన ఉద్యమాగ్నితో కాంగ్రెస్,బీజేపీ,చంద్రబాబు కుట్రల నుంచి తెలంగాణను కాపాడుకునేందుకు మరో పోరుకు సన్నద్ధమవుదామని జీవన్ రెడ్డి అన్నారు.

### రెండేళ్లుగా అభివృద్ధికి నోచుకోని నిజామాబాద్ జిల్లా

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల నుంచి నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ళు జిల్లా అభివృద్ధిలో పరుగులు పెట్టిందన్నారు.జిల్లాలోని ప్రతీ నియోజకవర్గంలో దాదాపు రూ.3 వేల



కోట్ల చొప్పున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా అమలు చేశామన్నారు.ప్రభుత్వం మారిన తరువాత జిల్లా ప్రగతికి కాంగ్రెస్,బీజేపీలు చేసింది శూన్యమని ఆయన విమర్శించారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వంటి వారు ఉన్నా అభివృద్ధి పనులు లేవని,జిల్లా అనాధగా మారిందని ఆయన అన్నారు.కాంగ్రెస్,బీజేపీలకి దమ్ముంటే అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?అని ఆయన సవాల్ విసిరారు.కాంగ్రెస్ నేతలు బ్రోకర్లు,బీజేపీ నాయకులు జోకర్లు అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు

### పండుగ వాతా వరణంలో ఘనంగా 'విజయ్ దివస్'

కేసీఆర్ ఆమరణ దీక్షతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటన చేసిన డిసెంబర్ 9వ తేదీని విజయ్ దివస్ గా పరిగణిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో మంగళవారం

### 'విజయ్ దివస్'ను

పండుగ వాతా వరణంలో ఘనంగా నిర్వహించారు.నిజామాబాద్ నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం 10:30 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు.అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఆ తర్వాత 'విజయ్ దివస్' కేక్ కట్ చేసి బెలూన్లు ఎగుర వేశారు.నగరంలోని పలు ఆసుపత్రులలో రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేశారు.

## బాపట్ల పురపాలక సంఘ మాస్టర్ ప్లాను పై ఈ నెల11 వ తేదీన మధ్యాహ్నం 03:00 గంటలకు కౌన్సిల్ హాల్ నందు అన్ని రాజకీయ పార్టీలకు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మరియు పట్టణ ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనదని మునిసిపల్ కమీషనర్ శ్రీ.జి.రఘునాథ రెడ్డి గారు తెలిపారు .



బాపట్ల పురపాలక సంఘం, బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 9 : బాపట్ల పురపాలక సంఘ మాస్టర్ ప్లాను పై ఈ నెల11 వ తేదీన మధ్యాహ్నం 03:00 గంటలకు కౌన్సిల్ హాల్ నందు అన్ని రాజకీయ పార్టీలకు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మరియు పట్టణ ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనదని మునిసిపల్ కమీషనర్ శ్రీ.జి.రఘునాథ రెడ్డి గారు తెలిపారు .

అభ్యంతరాలు తెలియపరచుటకు జనవరి 4వ తేదీ వరకు గడువు పెంపు .

బాపట్ల పట్టణ మాస్టర్ ప్లాన్ విధివిధానాలపై ఈ నెల 11వ తేదీన పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని మునిసిపల్ కమిషనర్ శ్రీ.జి.రఘునాథరెడ్డి గారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల వినతులు, ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణ కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ పై పురపాలక సంఘ కార్యాలయంలో 11వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం ఏర్పాటు చేశామని ప్రజలందరూ పాల్గొని మాస్టర్ ప్లాన్ రూపొందించుటకు సలహాలు,సూచనలు తెలియజేయాలని కోరారు. ప్రధానంగా మాస్టర్ ప్లాన్ విధానంపై అభ్యంతరాలు తెలపడానికి జనవరి 4వ తేదీ వరకు గడువు పెంచామని ఏమైనా అభ్యంతరాలు తెలిపేవారు జనవరి 4వ తేదీ లోపు మీ అభ్యంతరాలను రాతపూర్వకంగా తెలియచేయాలని కోరడమైనది.

## కర్లపాలెం మండలంలో కలెక్టర్ వినోద్ కుమార్ సుడిగాలి పర్యటన



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 9 : పలు ప్రభుత్వ కార్యాలయాలు తనిఖీ చేసిన కలెక్టర్... కర్లపాలెం కూరగాయల,చేపల మార్కెట్ లోని చిరు వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్న వైనం.. కర్లపాలెం మండలంలోని వివాదాస్పద భూమిని పరిశీలించిన కలెక్టర్... రైతులకు గోనె సంచులను ఉచితంగా అందజేస్తామన్న కలెక్టర్. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఉద్యోగులకు చర్యలు తప్పవు స్పష్టం చేసిన కలెక్టర్ వినోద్ కుమార్.

## ప్రైవేటు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల నియోజకవర్గ ఆధ్వర్యంలో జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమం



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 9 : ప్రైవేటు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల నియోజకవర్గ ఆధ్వర్యంలో జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమం ప్రతులను మీడియా ముందు ప్రవేశపెట్టి బాపట్ల మెడికల్ కాలేజీ మరియు 500 పడకల ఆసుపత్రి నిర్మాణం కాకుండా ప్రభుత్వం చేసి పిపీపీ పద్ధతి కి అప్పగించడం పై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కోన రఘుపతి ... ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజెర్ల నారాయణ రెడ్డి గారు, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి , బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య , పిట్టలవాని పాలెం మండలం కన్వీనర్ ఉయ్యూరు లీలా శ్రీనివాస రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అవినాష్ నాయుడు , జాన్ హేబెల్ బోడా , ఇనగలూరి మాల్యాద్రి , జోగి రాజా తదితర నాయకులు పాల్గొన్నారు...

## కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ పాసింజర్స్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా 'మొఖమాటి'...ఎన్నిక..!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ ప్యాసింజర్స్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎన్నిక మంగళవారం అత్యంత రసవత్తరంగా, ఉత్కంఠత మధ్య సాగింది. రహస్య బ్యాలెట్ పేపర్ ద్వారా సంఘ సభ్యులు ఓటింగ్ లో పాల్గొని ప్రెసిడెంట్ ను ఎన్నుకున్నారు. మొఖమాటి నాగేశ్వరరావు ఆవు దూడ గుర్తు, చొంగా శ్రీను బస్సు గుర్తుపై పోటీ చేశారు. 369 ఓట్లు పోలవ్వగా మోకమాటి నాగేశ్వరరావుకు 192 ఓట్లు ,చొంగ శ్రీనుకు 177 ఓట్లు పోలయ్యాయి. 15 ఓట్లు మెజార్టీతో మొఖమాటి నాగేశ్వరరావు ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యాడు. ప్రెసిడెంట్ పదవికి మాత్రమే పోలింగ్ జరిగింది. పోలింగ్ అధికారులుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు సింగారపు వెంకటేశ్వరరావు పెదపాటి ధర్మరాజు వ్యవహరించారు. కార్యవర్గం వివరాలు, ప్రెసిడెంట్ మొఖమాటి నాగేశ్వరరావు, కార్యదర్శి తిగురుపల్లి రాజారత్నం, ట్రెజరర్ ఎల్లపు అప్పలరాజు, యూనియన్ పెద్దలు పిల్ల వెంకటేశ్వరరావు, గోకరకొండ శ్రీను, శరకనం వెంకటరమణ, గంధం వీరన్న, పేరారపు సుందరం, రెడ్డి కామేశ్వరరావు, కొటికల రాముడు, వనం గంగాధర్, ఎల్లపు బాబి, చిటికెన చల్లారావు, తదితరులు పాల్గొన్నారు. కోరుకొండ ఎస్సై ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కోరుకొండ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఎస్ఐలు సత్యనారాయణ, రంగారావు పోలీస్ సిబ్బంది అల్లర్లు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. విజేత మొఖమాటి నాగేశ్వరరావుకు యూనియన్ సభ్యులు, నాయకులు పూలమాలలు, పుష్ప గుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620